


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 174 | మంగళవారం 5 - 8 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 174 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 5 TUESDAY AUGUST 2025 PAGES : 8 Rs :2-00

## చైనాకు ఎందుకు క్లీన్‌చిట్ ఇచ్చారు కేంద్రానిది 'డీడీఎల్‌జే' పాలసీ: కాంగ్రెస్ విమర్శ



న్యూఢిల్లీ : కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కేంద్ర ప్రభు త్వంపై విమర్శలు గుప్పి ంచారు. జూన్ 15, 2020న గల్వాన్‌లో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేసిన తర్వాత మాట్లాడిన ప్రధాని.మన భూభాగంలోకి ఎవరూ చొరబడలేదని చైనాకు ఎందుకు క్లీన్ చిట్ ఇచ్చారని ఆయన ప్రశ్నించారు. మన సైనికులు అమరులైనప్పటి నుంచి.. దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ.. సమాధా నాలు ఇవ్వడానికి బదులుగా, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా 'తిరస్కరి ంచు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు' అనే విధానాన్ని అనుసరిస్తూ వస్తోందంటూ ధ్వజమెత్తారు.జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎటువంటి పరిస్థితులైనా సృష్టిం చగదని జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయ ంలో చైనా పాకిస్థాన్‌కు బహిరంగంగా మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. చైనా మన భూ భాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరాం రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 2 వేల కిలోమీటర్ల మేర భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని రాహుల్ చేసిన వ్యాఖ్యలను సోమవారం సుప్రీం కోర్టు తప్పుబట్టింది. చైనా ఆక్రమించిందనే విష యం మీకెలా తెలుసని కాంగ్రెస్ నేతను ప్రశ్నించిన సర్వోన్నత న్యాయస్థానం.. నిజమైన భారతీయులెవరూ అలా మాట్లాడరంటూ వ్యాఖ్యానించింది.

## పాలనలో పీపుల్-విజన్-నేచర్-టెక్నాలజీకి ప్రాధాన్యమిస్తే

# అత్యుత్తమ ఫలితాలు: సీఎం చంద్రబాబు



%అమరావతి: విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యమిస్తూ చేసే పాలనతో అత్యుత్తమ ఫలితాలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు ఆయన సూచించారు.రాష్ట్ర స్థూల ఉత్పత్తి, అభివృద్ధి సూచికలపై వివిధ శాఖల ఉన్నతాధికారులతో సచివాలయంలో సీఎం సమీక్ష నిర్వహించారు.ఆర్థికాభివృద్ధితో పాటు రాష్ట్రంలోని ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాలు ముఖ్యమని సీఎం అన్నారు. కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలని.. కనీస అవసరాలు అందించాలని దిశానిర్దేశం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ.3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ ఉండాలన్నారు. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరకు అయ్యేలా సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలని చంద్రబాబు సూచించారు. అత్యుత్తమ సాంకేతికతను పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ఉత్పత్తులకు విలువ జోడింపు కీలకమన్న సీఎం.. దాని ద్వారానే రాష్ట్ర స్థూల ఉత్పత్తి గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. మైనింగ్, వ్యవసాయ ఉత్పత్తుల్లో జీవీఏ ప్రధాన అంశమన్నారు. జీఎస్డీపీ వృద్ధి చెందితేనే ప్రజలకు మరింత సంక్షేమం, అభివృద్ధి అందించగలమని చెప్పారు. అత్యధిక తలసరి ఆదాయం కలిగిన రాష్ట్రంగా ఏపీ తయారు కావాలని సీఎం ఆకాంక్షించారు.

## ఈ అమూల్యమైన క్షణాలు మరువలేనివి.. కేంద్రమంత్రి పెమ్మసాని పోస్ట్



దిల్లీ: కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తన కుటుంబసభ్యులతో వెళ్లి ప్రధాని నరేంద్రమోదీ ని కలిశారు. ఈ అమూల్యమైన క్షణాలు మరువలేనివని పెమ్మసాని పేర్కొన్నారు.ఈ మేరకు తన కుటుంబంతో ప్రధానిని కలిసిన ఫొటోలను సోషల్ మీడియాలో ఆయన పోస్ట్ చేశారు.''ఈరోజు ప్రధాని నరేంద్రమోదీని కుటుంబస భ్యులతోపాటు మర్యాదపూర్వకంగా కలిసే అవకాశం లభించింది. ఈ అమూల్యమైన క్షణాలు మరువలేనివి. ప్రధాని తన విలువైన సమయాన్ని కేటాయించినందుకు మా కుటుంబం తరఫున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు. మోదీ దూరదృష్టి గల నాయకత్వం, అంకితభావం, వినయ శీలతతో కూడిన వ్యక్తిత్వం మమ్మల్ని ఎంతో ప్రభావితం చేసింది. ఈ క్షణాలు మాకు ఎప్పటికీ గుర్తుండిపోతాయి" అని పెమ్మసాని చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## శ్రీకృష్ణుడే మొదటి రాయబారి: సుప్రీం కోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు



దిల్లీ: ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం, శ్రీ బాంకే బిహారీ టెంపుల్ ట్రస్ట్ వివాదంలో సుప్రీంకోర్టు ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. శ్రీకృష్ణుడే మొదటి రాయబారి అని..మధ్యవర్తిత్వం ద్వారా సమస్యను పరిష్కరించుకోవడానికి ప్రయత్నించాలంటూ ఇరుపక్షాలకు సూచి ంచింది. ఇందుకోసం ఒక కమిటీని ప్రతిపాదించింది. ఆలయ నిధుల నుంచి రూ.500 కోట్లతో కారిడా ర్‌ను అభివృద్ధి చేయాలని ప్రతిపాదిస్తూ ఉత్తర్‌ప్రదేశ్ ప్రభుత్వం ఒక ఆర్డినెన్స్ తీసుకు వచ్చింది. దీనిని సవా ల్ చేస్తూ కొందరు వ్యక్తులు సుప్రీంకోర్టును ఆశ్రయి ంచారు. ఈ విచారణ సందర్భంగా శ్రీకృష్ణుడి రాయబారం గురించి సర్వోన్నత న్యాయస్థానం ప్రస్తావించి ంది. ఆర్డినెన్స్‌ను ఆమోదించడంలో తొందర ఎందుకని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. దీని రాజ్యాంగబద్ధతను పరిశీలిం చాలని అలహాబాద్ హైకోర్టును ఆదేశించింది.

## వైఎస్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి..

# ఎలాంటి ఫిర్యాదు చేయలేదు: కిల్లి కృపారాణి



అమరావతి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మార్పు అంశం గురించి ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ చీఫ్ మార్పుపై ఎలాంటి అనుమానాలు వద్దని ఆమె అన్నారు. ప్రస్తుత పీసీసీ చీఫ్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. అయినా షర్మిల వర్కింగ్ స్టైల్ షర్మిలదేనని అన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని... అయినా, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ ను అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని అడిగితే... కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని... పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్నించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు. రాజా హరిసింగ్ సమయంలోనే శ్రీనగర్ కు పాక్ దళాలు వచ్చాయని... అప్పుడు నెహ్రూ సహాయాన్ని హరిసింగ్ కోరారని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ఆదేశం మేరకే ఎల్వోసీ ఏర్పాటయిందని తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కు మద్దతిస్తే... ఆయన సుంకాల పేరుతో భారత్ ను బాదేస్తున్నారని విమర్శించారు.

## రఘురామ కేసులో బిగ్ ట్విస్ట్..! సుప్రీంలో కానిస్టేబుల్ యూటర్న్..!



అమరావతి:ఏపీలో అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ గా ఉన్న టీడీపీ ఎమ్మెల్యే రఘురామకృష్ణంరాజుకు సంబంధించిన ఓ పాత కేసులో ఇవాళ కీలక పరిణామం చోటు చేసుకుంది. రఘురామకృష్ణంరాజు వైసీపీ రెబెల్ ఎంపీగా ఉండగా.. హైదరాబాద్ లోని ఆయన ఇంటి వద్ద పోలీసులతో నిఘా పెట్టించారు. ఇలా నిఘా కోసం వెళ్లిన ఓ కానిస్టేబుల్ ను బంధించి కొట్టారంటూ రఘురామతో పాటు ఆయన కుమారుడు భరత్ పై గతంలో కేసు నమోదైంది. ఈ కేసులో ఇవాళ సుప్రీంకోర్టులో విచారణ సందర్భంగా ట్విస్ట్ ఎదురైంది.హైదరాబాద్ గచ్చిబౌలిలోని రఘురామరాజు ఇంటి వద్ద నిఘా కోసం అప్పటి వైసీపీ ప్రభుత్వం నిఘా కోసం కానిస్టేబుళ్లను పంపింది. అయితే ఇందులో ఫరూక్ బాషా అనే కానిస్టేబుల్ ఇలా నిఘాకు ప్రయత్నిస్తుండగా.. ఆయన్ను పట్టుకుని రఘురామ, ఆయన కుమారుడు భరత్ దాడి చేసినట్లు గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేసారు. వాస్తవానికి తాము ఆయనపై దాడి చేయలేదని వారు అప్పట్లో ఆరోపించారు. తమ ఇంటి వద్ద నిఘా పెట్టారని ఇచ్చిన ఫిర్యాదును పట్టించుకోకుండా నిఘా కోసం వచ్చిన కానిస్టేబుల్ ను కొట్టారని కేసు నమోదు చేయడంపై రఘురామ తీవ్ర అభ్యంతరం తెలిపారు.అయితే అప్పట్లో వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండటంతో ఈ వ్యవహారంపై రఘురామ హైకోర్టును ఆశ్రయించారు. అయితే హైకోర్టు రఘురామ పిటిషన్ ను తోసిపుచ్చింది. దీనిపై ఆ తర్వాత ఆయన సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. సుప్రీంకోర్టులో జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ బెంచ్ ఈ పిటిషన్ ను విచారించింది. అదే సమయంలో ఫిర్యాదుదారుగా ఉన్న కానిస్టేబుల్ ఫరూక్ బాషా ఈ కేసును తాను ఇకపై కొనసాగి ంచదల్చుకోలేదని తెలిపారు.దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఆ మేరకు అఫిడవిట్ దాఖలు చేయాలని సూచించింది. అలాగే రఘురామ లాయర్ ను సైతం అప్పట్లో చోటు చేసుకున్న పరిణామాలపై పూర్తి వివరాలు సమర్పిం చాలని ఆదేశించింది. దీంతో రెండు వారాల తర్వాత జరిగే తదుపరి విచారణ లో రఘురామకు ఊరట కల్పించే విషయం లో సుప్రీంకోర్టు తుది నిర్ణయం తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## ఏఐతో 2 గంటల్లో శ్రీవారి దర్శనమా ?

# మరి కొత్త క్యూకాంప్లెక్స్ ఎందుకు?



అమరావతి: ఏపీలో తిరుమల శ్రీవారి దర్శనం విషయంలో కూటమి ప్రభుత్వం తీసుకున్న ఓ నిర్ణయం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమవుతోంది. తిరుమలకు వచ్చే భక్తులకు ప్రస్తుతం ఉన్న సుదీర్ఘ వెయిటింగ్ కాలాన్ని తగ్గిస్తూ ఏఐ వాడకంతో కేవలం రెండు గంటల్లోనే దర్శనం పూర్తయ్యేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు బోర్డు చేసిన ప్రకటన సంచలనం రేపింది. దీనిపై ఇప్పటికే టీటీడీ మాజీ ఈవో ఎల్వీ సుబ్రమణ్యం వంటి వారు అసాధ్యమని చెప్పగా.. బోర్డు ఛైర్మన్ బీఆర్ నాయుడు ఖండించారు.ఈ నేపథ్యంలో ఇవాళ వైసీపీ అధికార ప్రతినిధి, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి ఏఐతో రెండు గంట్లలో శ్రీవారి దర్శనం అంటూ బోర్డు ఊదరగొట్టడాన్ని తప్పుబట్టారు. తిరుమలలో ఏఐ టెక్నాలజీతో రెండు గంటల్లోనే భక్తులకు శ్రీవారి దర్శనం అంటూ టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు చేస్తున్నదంతా ప్రచార ఆర్భాటమేనని భూమన మండిపడ్డారు. ఏఐ టెక్నాలజీతో రెండు గంటల్లోనే శ్రీవారి దర్శనం అంటూ మాట్లాడుతున్న ఛైర్మన్ శ్రీవారి దర్శనం కోసం ప్రస్తుతం ఉన్న రెండు క్యూ కాంప్లెక్స్ లు సరిపోవడం లేదని మూడో క్యూ కాంప్లెక్స్‌కు పాలకమండిలో ఎలా నిర్ణయం తీసుకున్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఇప్పటికే ఉచితంగా మాకు ఏఐ టెక్నాలజీని ఇచ్చేందుకు ముందుకు వచ్చారంటూ గూగుల్, టీసీఎస్ ప్రతినిధులకు కొండపైన గెస్ట్‌హౌస్‌లను కేటాయించడం, టీటీడీ వాహనాలను వాడుకు నేందుకు అనుమతించడం, టీటీడీ సిబ్బందిని కేటాయించడం ఎలా చేస్తున్నారని భూమన ప్రశ్నించారు. ఆ సంస్థల ఉద్యోగులకు టీటీడీ ఖర్చుతో వాహనాలను ఎలా అందిస్తున్నారో చెప్పాలన్నారు. తొమ్మిది నెలలుగా ఏఐ టెక్నాలజీని తీసుకువస్తున్నామంటూ ఆయన పదవీ కాలం ముగిసే వరకూ ఇదే చెబుతూ కాలక్షేపం చేస్తారా అని అడిగారు.ప్రతిరోజూ దాదాపు లక్ష మంది భక్తులు వచ్చే టీటీడీలో భక్తుల సౌకర్యాలపై దృష్టి సారించాల్సిన టీటీడీ ఛైర్మన్ తన ప్రచారం కోసం, పరస్పర విరుద్ధమైన నిర్ణయాలను ఎలా తీసుకుంటారని భూమన ప్రశ్నించారు. ఆలయ సంప్రదాయాలకు అనుగుణంగానే భక్తుల దర్శన ఏర్పాట్లు ఉండాలే కానీ, ఏఐ పేరుతో కొత్త విధానాలను ఆలయంలో ప్రవేశపెట్టడంపై హైందవధర్మ పరిరక్షకుల సలహాలను ఎక్కడా తీసుకోలేదని విమర్శించారు.

# దేశభక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా

## ప్రతి ఇంటిపైనా జాతీయ పతాకం ఎగురవేయాలి జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ




విజయవాడ,ఆగష్టు 04రాయల్ జర్నలిజం ఆజాదీ కా అమృత్ మహోత్సావ్ లో భాగంగా ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించేలా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు జిల్లా వ్యాప్తంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు . హర్ ఘర్ తిరంగా 2025 సందర్భంగా ప్రచార పోస్టర్ ను సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో విడుదల చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ప్రజలలో దేశ భక్తిని మరింతగా పెంపొందించేలా జిల్లా అంతటా పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 8 వరకు పాఠశాల, అన్ని విద్యా సంస్థలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించాలన్నారు తెలిపారు. ప్రభుత్వ భవనాలను అలంకరించడం విద్యార్థులకు తిరంగా రంగోలి, తిరంగా రాఖి మేకింగ్ వర్క్ షాప్స్ , తిరంగా వేవ్స్ అండ్ త్రెడ్స్ కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. 9 నుండి 12వ తేదీ వరకు తిరంగా మహోత్సవ్ పేరుతో ప్రజా ప్రతినిధులు , వి.ఐ.పి లు పాల్గొనేలా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని , ఇందులో స్థానిక ఉత్పత్తులతో డ్వాక్రా మహిళలతో తిరంగా కలర్ థీం తో ప్రత్యేక తిరంగా మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హర్ ఘర్ తిరంగా సేల్ఫీ బూత్ లను ఏర్పాటు చేయడం , ఫోటోలను www.harghartiranga.com వెబ్సైటు నందు అప్లోడ్ చేయడం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరంగా బైక్ ర్యాలీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాస్థాయి నుండి గ్రామ స్థాయి వరకు తిరంగా యాత్ర 13 నుండి 15 వ తేదీ వరకు ప్రభుత్వ భవనాలను, పాఠశాలలను, హోటళ్ళ ను, వంతెనలు, డ్యాం లను విద్యుదీకరించి, అలంకరించి జాతీయ జెండాలను ఎగుర వేయడానికి సిద్ధం చేయాలన్నారు ఈ కార్యక్రమాలకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, డి ఆర్ ఓ ఎం. లక్ష్మీనరసింహం, యువజన సంక్షేమ అధికారి కె.శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ ఎం.సుహాసిని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి



బాపట్ల,ఆగస్టు 04 రాయల్ జర్నలిజంప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు.సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా ఆయన స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా బాధ్యతతో పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 205 వినతులు అందగా, వారు పలు సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చేశారు.మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల దరఖాస్తులపై స్పందించి, దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ కు వచ్చే దరఖాస్తులను ఆడిటింగ్ చేయుటకు ఆడిట్ టీం వివరాలను అందజేయాలని, వారికి ఆడిటింగ్ చేయుటలో శిక్షణ తరగతులు నిర్వహించి పి జి ఆర్ ఎస్ లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు.పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్,దత్తత చేయుటలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మండల ప్రత్యేక అధికారులకు, మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలని, మిగిలిపోయిన పించను మొత్తాలను బ్యాంకులో జమ చేయాలని ఆయన అధికారులకు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఆక్వా ప్రాసెసింగ్ సెంటర్లు, గ్రానైట్ మైనింగ్, గ్రానైట్ కటింగ్, పాలిషింగ్, ఎం ఎస్ ఎం .ఈ మొదలగు పారిశ్రామిక కేంద్రాలలో, వాణిజ్య కేంద్రాల్లో పనిచేస్తూ చట్ట పరిధిలోకి వచ్చే ప్రతి కార్మికునికి రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా కార్మిక శాఖ అధికారికి పలు సూచన చేశారు. యూరియాను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మిన సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు.పిల్లలను దత్తత తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టపరంగా మాత్రమే దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. చట్టపరంగా కాకుండా ఇతర మార్గాల ద్వారా పిల్లలను దత్తత తీసుకున్న ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు %ఃఃఃఃఃఃః.ఝతీఃః.ఃఃః.స్త్రశీజ.ఱఅ% పోర్టల్ ను గానీ లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాపట్ల వారిని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు.పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ వారి"కలిసొచ్చే-కాలానికి నడిసొచ్చే పిల్లలు" పోస్టర్ కేర్ దత్తత వాల్ పోస్టర్లు, జిల్లా విద్య శాఖ అధికారి వారి " పాఠశాల విద్య" వాల్ పోస్టర్ మరియు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి "ప్రపంచ తల్లిపాల వారోత్సవం" వాల్ పోస్టర్,





"కంటి ఆరోగ్యం - సంరక్షణ" వాల్ పోస్టర్ ను మరియు "జాతీయ నులి పురుగుల నిర్మూలన" కార్యక్రమం నకు సంబంధించి వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు.జిల్లా అధికారులు సెలవు పైన గాని, కోర్టు పనులపై గాని, శిక్షణా తరగతుల పైన గాని ఇతర ఏ సందర్భంలోనైనా ప్రధాన కార్య స్థానం వదిలి వెళ్ళేటప్పుడు జిల్లా కలెక్టర్ వారి అనుమతి పొంది వెళ్లాలని, అట్లు అనుమతి పొందని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలి



బాపట్ల,ఆగస్టు 04 ( రాయల్ జర్నలిజం) అర్జీదారుల సమస్యలు నిర్ణిత గడువులోపు చట్టపరిధిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను స్వయంగా ఎస్పీకి విన్నవించుకున్నారు. వారి సమస్యలు విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించి వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడి, అర్జీలను చట్టపరిధిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్యలను పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ అదికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రతి సోమవారం పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లా ప్రజలు స్వేచ్ఛగా తమ సమస్యలు విన్నవించుకోవచ్చునని తెలిపారు. అందజేసిన రాతపూర్వక అర్జీలను సంబంధిత పోలీస్ అధికారులకు పంపి త్వరితగతిన చట్టపరిదిలో విచారణ జరిపించి, బాదితుల సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను చట్ట పరిదిలో త్వరితగతిన విచారించి నిర్ణిత గడువులోపు సమస్య పరిష్కారం చూపని యెడల సంబంధిత పోలీస్ అదికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ పోలీస్ అదికారులను హెచ్చరించారు.ఈ రోజు నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక లావాదేవీలు, భూ వివాదాలు మరియు ఇతర సమస్యల గురించి 67 మంది అర్జీదారులు తమ సమస్యలు విన్నవించుకున్నారు. వాటిని సంబంధిత పోలీస్ అధికారులకు పంపడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



చిత్తూరు (ఢిల్లీ)ఆగస్టు 04రాయల్ జర్నలిజం లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను, సోమవారం దేశ రాజధాని ఢిల్లీలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాద పూర్వకంగా కలిసారు.. దుశ్శాలువాతో సత్కరించారు.అనంతరం తిరుమల శ్రీవారి ప్రతిమను అందజేసి గౌరవించారు. అలాగే లోక్ సభను సమర్ధవంతంగా నిర్వహిస్తున్న స్పీకర్ ఓం బిర్లాకు అభినందనలు తెలియజేశారు చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు .

# రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి





బాపట్ల,ఆగస్టు 04 ( రాయల్ జర్నలిజం) యూరియా కొరత కారణంగా రైతులు ఇబ్బంది పడుతున్నారని సోమవారం బాపట్ల కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) హాల్ లో బాపట్ల జిల్లా కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందించిన బాపట్ల జిల్లా వైఎస్ఆర్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ మాజీ మంత్రివర్యులు మేరుగు నాగార్జున, ఏపీ మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి , పర్చూరు నియోజకవర్గ సమన్వయకర్త గాదె మధుసూదన్ రెడ్డి, వైసిపి రాష్ట్ర కార్యదర్శులు మోదుగుల బసవ పున్నారెడ్డి,చేజర్ల నారాయణరెడ్డి మరియు తదితర వైస్సార్సీపీ

# ప్రతి చిన్నారికి అల్బెండజోల్ నులిపురుగు నివారణ మాత్రలు అందించాలి

## అధికారుల సమన్వయంతో నులిపురుగు నివారణ మాత్ర పంపిణీ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి: జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశ



రాయల్ జర్నలిజం,విజయవాడ,ఆగస్టు 04 జిల్లా వ్యాప్తంగా ప్రతి చిన్నారికి అల్బెండజోల్ సులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు అధికారుల సమన్వయంతో చర్యలను తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డా. జి. లక్ష్మీశ తెలిపారు.ఈనెల 12 వ తేదీన నిర్వహించనున్న నులిపురుగుల నివారణ దినోత్సవ (నేషనల్ డివార్మింగ్ డే) కార్యక్రమ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రచార పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులలో అనారోగ్య సమస్యలకు ప్రధాన కారణమవుతున్న నులిపురుగులను నివారించాల్సిన అవసరం ఉందన్నారు. నులిపురుగు నివారణకు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహిస్తాయన్నారు. దీనిలో భాగంగా ఏడాది సంవత్సరం నుండి 19 సంవత్సరాల వయస్సు లోపు ప్రతి చిన్నారికి అల్బెండజోల్ సులిపురుగు నివారణ మాత్రను పంపిణీ చేసేందుకు వైద్య అధికారులు రంగం సిద్ధం చేయడం జరిగిందన్నారు. విద్య, వైద్య ఆరోగ్య, పంచాయతీరాజ్, మున్సిపల్ కార్పొరేషన్, రెవెన్యూ తదితర శాఖ అధికారులు సమన్వయంతో కృషి చేసి కార్యక్రమాన్ని జయప్రదం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతీ పాఠశాల, కళాశాలలో నులిపురుగు నివారణ మందు పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. మాత్ర వినియోగంలో వైద్య అధికారులు సూచనలు. సలహాలను పరిగణంలోకి తీసుకోవాలన్నారు. ప్రస్తుతం అనారోగ్యంతో ఉన్న చిన్నారులకు ఇతర మందులు వినియోగిస్తున్న పిల్లలకు నులిపురుగుల నివారణ మాత్రను ఇవ్వకూడదన్నారు. మాత్ర వేసే కేంద్రాలలో త్రాగునీటిని తప్పని సరిగా అందుబాటులో ఉంచాలన్నారు. మాత్రను చేతితో తాకరాదని కేవలం చెండాలతో మాత్రమే పిల్లలకు అందించాలన్నారు. నులిపురుగు వలన కలిగే దృష్ఫలితాలను తల్లితండ్రులకు వివరించి మాత్రలను వినియోగించేలా చర్యలు తీసుకోవాన్నారు. మాత్రలు వినియోగించిన కొంత మంది పిల్లలలో వికారం, వాంతులు, వంటి తాత్కాలిక ప్రభావాలు ఎదురవుతాయని ఇది ఏ మాత్రం ప్రమాద కారం కాదని, చికిత్స అందించి నివారించాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అన్నారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ డిఆర్వో ఎమ్.లక్ష్మీనరసింహం డియం హెచ్వ డా. యం సుహాసిని, ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్ కె రుక్సానా గ్రామవార్డు సచివాలయాల జిల్లా అధికారి జి. జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడలో కదంతొక్కిన జర్నలిస్టులు కాకినాడలో కదంతొక్కిన జర్నలిస్టులు

## ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిమాండ్స్ దేకలెక్టరేట్ ఎదుట రాస్తారోకో, నిరసన




కాకినాడరాయల్ జర్నలిజంఆగస్టు 04 : జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కాకినాడలో జర్నలిస్టులు కదం తొక్కారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్)పిలుపు మేరకు సోమవారం డిమాండ్స్ డే నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి జర్నలిస్టులు కలెక్టరేట్ కు చేరుకొని అక్కడ నిరసన వ్యక్తం చేసి రాస్తారోకో చేపట్టారు. అనంతరం కలెక్టర్ షన్మోహన్ సగిలి కు డిమాడ్లతో కూడిన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు వాతాడ నవీన్ రాజ్, ముమ్మిడి లక్ష్మణ్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ప్రభుత్వాల వైఖరి మారాలని కోరారు. జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇస్తామని జీఓ లు విడుదల చేస్తూ దానిని అమలు చేయకుండా కాలయాపన చేస్తున్నాయని విమర్శించారు. చివరికి అక్రిడేషన్లు ప్రతీ ఏడాది ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారన్నారు. అనేక రాష్ట్రాలలో సీనియర్ జర్నలిస్టులకు ఫెన్షన్ సదుపాయం ఇస్తున్నందున ఇక్కడ కూడా వెంటనే అమలు చేయాలని, ఇప్పటికైనా జిల్లాలోని జర్నలిస్టులు అందరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, వెంటనే అక్రిడేషన్ల జీఓ జారీ చేయాలని డిమాండ్ చేశారు.సమాచార శాఖను బలోపేతం చేయాలని, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, భీమా సదుపాయం వర్తింపజేయాలని, ఏసీ బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టుల కమిటీలను ఏర్పాటు చేయాలని, అక్రిడేషన్ కమిటీలు ఏపీడబ్ల్యూజేఎఫ్ ఏపీ బీజేఏలకు అవకాశం కల్పించాలని, జర్నలిస్టుల ఆరోగ్య భీమాను పునరుద్ధరించాలని, జర్నలిస్టుల వృద్ధాశ్రమాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ జిల్లా నాయకులు ఎండి అధికార్, జి. శోభన్ బాబు,డి శ్రీధర్, పుర్రే త్రినాధ్, నానాజీ, బాబీ, సత్తిబాబు, వాసంశెట్టి శ్రీనివాస్, జగ్గంపేట నియోజకవర్గ అధ్యక్షులు వీరభద్రరావు, కార్యదర్శి పండు, పిఠాపురం నియోజకవర్గ అధ్యక్షులు సత్య, పెద్దాపురం నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి, తుని నియోజకవర్గ నాయకులు బి. ప్రవీణ్, పడాల ప్రసాద్, లోవరాజు, తాళ్ళరేవు నాయకులు మల్లేశ్వరరావు, స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు.

**వైసిపి నాయకులు మద్దత్తు**

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేపట్టిన డిమాండ్స్ దేకు వైసిపి జిల్లా నాయకులు మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల న్యాయపరమైన డిమాండ్లు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని జర్నలిస్టుల ఆందోళనకు వైసీపీ తరపున మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. మద్దతు ప్రకటించిన వారిలో వైసిపి కాకినాడ జిల్లా అధ్యక్షులు దాడిశెట్టి రాజా, మాజీ ఎంపీ వంగా గీత, మాజీ మంత్రి తోట నరసింహం, మాజీ ఎమ్మెల్యేలు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి, దవులూరి దొరబాబు కాకినాడ సిటీ వైసిపి నాయకులు తదితరులు ఉన్నారు.



# యానాం: ప్రజల ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి పుట్టినరోజు



యానాంరాయల్ జర్నలిజం ఆగస్టు 04 : ఢిల్లీ ప్రతినిధి మల్లాడి కుటుంబ సమేతంగా తీర్థయాత్రలో ఉన్న నేపథ్యంలో సీఎం రంగస్వామికి ఫోన్లోనే పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఢిల్లీ ప్రతినిధి మల్లాడిసీఎం రంగసామికి దేవుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలు అందించాలని కోరారుముఖ్యంగా వచ్చే పుట్టిన రోజు నాటికి మీ నేతృత్వంలో(రంగసామి) ఎన్డీఏ కూటమీ ప్రభుత్వం మళ్ళీ బాధ్యతలు చేపట్టాలని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేయాలని మల్లాడి ఆకాంక్షిస్తూ సీఎం రంగస్వామికి శుభాకాంక్షలు తెలిపారు

# 7న 1200 ఉద్యోగాలకు జాబ్ మేళా



కాకినాడరాయల్ జర్నలిజం ఆగస్టు 04 : కాకినాడ వికాస ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన 1200 ఉద్యోగాలకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు సహకారంతో ఇంద్రపాలెం ఐడియల్ కళాశాలలో నిర్వహించనున్న ఈ జాబ్ మేళాకు సంబంధించిన గోడ పత్రికను సోమవారం కాకినాడ కలెక్టరేట్లో ఆయన ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాలో 33 ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయన్నారు.

# ఇన్స్పైర్ మనక్ 2025 సంవత్సరానికి నామినేషన్లను ఆహ్వానిస్తూ గోడపత్రిక విడుదల చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్




కాకినాడరాయల్ జర్నలిజంఆగస్టు 04 : ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అన్ని యాజమాన్యాల పాఠశాలల నుండి తప్పనిసరిగా విద్యార్థులను నామినేట్ చేయాలని ప్రాథమిక ఉన్నత పాఠశాలల నుండి మూడు నామినేషన్స్ ఉన్నత పాఠశాలల నుండి 5 నామినేషన్స్ మరియు ప్లస్ వన్ ప్లస్ టు ఉన్న పాఠశాలల సైన్స్ విద్యార్థుల నుండి రెండు నామినేషన్స్ పంపించాలని తెలియజేశారునామినేషన్స్ పంపించటకు ఆఖరి తేదీ సెప్టెంబర్ 15 2025 ఈ సంవత్సరం ప్రతి పాఠశాల నుండి అత్యుత్తమ ఆవిష్కరణలకు సంబంధించిన నామినేషన్స్ పంపించి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని ఆయన ఆకాంక్షించారు ఈ గోడ పత్రిక ఆవిష్కరణలో అడిషనల్ డైరెక్టర్ షరీఫ్ డి సి ఈ బి సెక్రటరీ ఎం వెంకటరావు పెదపూడి మండల ఎంఈఓ 1 కే సత్యనారాయణ జిల్లా సైన్స్ అధికారి ఎం శ్రీనివాస్ వినీత్ సూపరింటెండెంట్ పెండెం ప్రకాష్ హ్యాండ్ రైటింగ్ కోఆర్డినేటర్ బొడ్డు అబ్రహం హాన్స్ పాల్గొన్నారు కొత్త పాఠశాలల రిజిస్ట్రేషన్ యూసర్ నేమ్ పాస్వర్డ్ ఈమెయిల్ ఐడి మార్చుకొనుట తదితర అంశాలపై సందేహాలు ఉంటే జిల్లా సైన్స్ అధికారి ఎం శ్రీనివాస్ వినీల్ 9912788333 సంప్రదించాలని తెలియజేశారు

# ట్రాఫిక్ సమస్యలకు చెక్ పున్నమి ఘాట్ వరకు ఎన్‌హెచ్ 65 విస్తరణ




విజయవాడరాయల్ జర్నలిజంఆగస్టు 04 : గొల్లపూడి, దుర్గ గుడి ప్రాంతవాసులకు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ శుభవార్త తెలిపారు. ఈ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు చెక్ పెట్టేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఎన్‌హెచ్ 65ను ఆరు లేన్లుగా, భవానీపురంలోని పున్నమి ఘాట్ వరకు విస్తరించేందుకు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ఆమోదం తెలిపారు. దీనికి సంబంధించిన వెంటనే డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్‌హెచ్ 65 నగరం మధ్య వరకు విస్తరిస్తున్నందున, రోడ్డు మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టాలని అందుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని గడ్కరీ ఎంపీ చిన్నికి తెలిపారు.గడ్కరీ ఆమోదం వల్ల ఎన్‌హెచ్ 65ను ఆరు లేన్లుగా పున్నమి ఘాట్ వరకు విస్తరిస్తే ఈ ఆరు వరుసల విస్తరణ మరో నాలుగు కిలోమీటర్ల మేర పెరుగుతుంది. వాస్తవానికి ఇక్కడ గొల్లపూడి నుంచి దుర్గగుడి వంతెన వరకు పెద్ద ఎత్తున ట్రాఫిక్ ఉంటుంది. గంటల తరబడి ట్రాఫిక్‌లో చిక్కుకుని ప్రయాణికులు, వాహనదారులు చుక్కలు చూస్తున్నారు. సమస్య పరిష్కరించాలని ఎప్పటి నుంచో కోరుతున్నారు. తాజాగా దీనికి ఆమోదం లభించింది.తాజాగా దీనికి ఆమోదం లభించింది.ప్రస్తుత నిర్ణయంతో ఎన్‌హెచ్ 65 భవానీపురం వరకు ఆరు వరసలుగా వస్తుంది. అక్కడ నుంచి దుర్గగుడి పై వంతెన మొదలవుతుంది. దీనివల్ల హైదరాబాద్ నుంచి వచ్చే ప్రయాణికులకు, దర్శనానికి వచ్చే భక్తులకు అలానే నగరంలో ప్రయాణించేవారికి ఊరట లభించనుంది. దీన్ని విస్తరించడం వల్ల ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారం దొరుకుతుంది గొల్లపూడిలోనే ఎన్టీఆర్ జిల్లాకు చెందిన వివిధ శాఖల ఆఫీసులు ఉన్నాయి. ఆ కార్యాలయాలకు వెళ్లే వారికి కూడా ప్రయాణం సులభం కానుంది. విస్తరణ వల్ల రోడ్డు మధ్యలో సుందరీకరణ పనులు చేపట్టడం వల్ల కాలుష్యానికి చెక్ పడుతుందని భావిస్తున్నారు.వాస్తవానికి ఎన్‌హెచ్-65 హైదరాబాద్ నుంచి మల్కాపురం వరకు 40 కి.మీ మేర ఆరు లేన్లుగా విస్తరించి ఉంది. అయితే మల్కాపురం 226 కిమీ మేర గొల్లపూడి పశ్చిమ బైపాస్ నాలుగు లేన్ల నుంచి ఆరు లేన్లగా విస్తరించాలని కొన్నాళ్ల క్రితం ప్రతిపాదించారు. ఇక ఇదే సమయంలో నేషనల్ హైవే అధికారులు గొల్లపూడి వరకు కాకుండా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే కంచికచర్ల వరకే విస్తరించాలనే ప్రతి పాదనను తెర మీదకు తెచ్చారు. ఈ అంశాన్ని ఎంపీ చిన్ని సీఎం చంద్రబాబు, కేంద్రం దృష్టికి తీసుకువెళ్లారు. చంద్రబాబు సైతం దీని గురించి కేంద్రానికి లేఖ రాశారు.అయితే శనివారం నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ మంగళగిరిలో నిర్వహించిన జాతీయ రహదారుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ శివనాథ్ ఎన్‌హెచ్ 65 ఆరు వరుసల విస్తరణ విజయవాడ బయటకే పరిమితం చేయకుండా భవానీపురంలోని పున్నమిఘాట్ వరకు విస్తరించాలని విన్నవించారు. ఆ ప్రతిపాదనకు గడ్కరీ సరే అన్నారు. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటున్నారు.

# అర్జీలకు నిర్ణిత గడువులోపు పరిష్కారం చూపాలి



కాకినాడరాయల్ జర్నలిజం ఆగస్టు 04 : ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ కార్యక్రమం ద్వారా వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజల నుంచి అందిన అర్జీలకు నిర్ణిత గడువులోపు పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వివేకానంద హాలులో నిర్వహించిన జిల్లా స్థాయి ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జేసీ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, ట్రైనీ కలెక్టర్ జె.మనిషా, సీపీవో పీ త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడి ఎ.శ్రీనివాసరావు, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల, ఎస్డీసీ జీజీహెచ్ ఎన్. శ్రీధర్ లతో కలిసి ప్రజల నుంచి ఆర్జీలను స్వీకరించారు. అర్జీదారుల సమస్యలను ఆయన ఆలకించి, వారీ అర్జీలపై సత్వర పరిష్కారం అందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానంగా రేషన్ కార్డులు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, ఆక్రమణల తొలగింపు, ఉపాధి కల్పన, తల్లికి వందనం, భూములు ఆన్ లైన్ లైన్, సదరమ్ సర్టిఫికేట్ల జారీ తదితర వ్యక్తిగత సమస్యలతో పాటు, ఆయా ఆవాసాల్లో ఎదుర్కొంటున్న సామాజిక సమస్యలపై ప్రజల నుంచి 580 అర్జీలు అందగా వాటన్నిటినీ ఆర్ఎస్ పోర్టల్ లో ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసి, అర్జీదారులకు రశీదులు అందజేసారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ప్రతి ఆర్జీని నిర్దిష్ట కాలపరిమితి లోపు పరిష్కారాలను అందించాలన్నారు. ఒకే అంశంపై మళ్లీ మళ్లీ దరఖాస్తు నమోదు అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలను ఆన్ లైన్ నమోదు చేయాలన్నారు. వివిధ శాఖల అంశాలపై నమోదైన అర్జీల పరిష్కారం పట్ల ఆయా శాఖల జిల్లా స్థాయి అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు, కలెక్టర్ కార్యాలయ సెక్షన్ సూపరిండెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంజీవ్ గ్రూప్ అఫ్ కాలేజెస్ నందు జాతీయ వాణిజ్య దినోత్సవం 2025




కాకినాడరాయల్ జర్నలిజం ఆగస్టు 04 : సోమవారం సంజీవ్ గ్రూప్ ఆఫ్ కాలేజెస్ నందు ' జాతీయ వాణిజ్య దినోత్సవం 2025'ను ఘనముగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భముగా కళాశాల చైర్మన్ పి. రామ్ సంజీవ్ మాట్లాడుతూ దేశాభివృద్ధిలో వాణిజ్యం కీలక పాత్ర పోషిస్తుంది అని తెలియజేయడం జరిగినది. అలాగే కళాశాల కరస్పాండెంట్ పి. ఆనంద రాయుడు మాట్లాడుతూ దేశాభివృద్ధిలో కామర్స్ విద్యార్థుల ప్రాముఖ్యతను వివరించడం జరిగింది. విద్యార్థులు వివిధ రకాల చార్ట్స్, రోల్ ప్లే, పవర్ పాయింట్ ప్రజెంటేషన్, కామర్స్ ఎగ్జిబిషన్, క్విజ్ మొదలైన పోటీలలో పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమము నందు వివిధ కళాశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు క్విజ్ పోటీని నిర్వహించి నగదు బహుమతులను ప్రధానం చేయడం జరిగినది. ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపాల్ డి.భువన్ కుమార్, కళాశాల ఏ ఓ శ్రీ పి. శ్రీనివాస్ , కళాశాల అకడమిక్ డీన్ సి ఎచ్.రవి వర్మ , కళాశాల అకడమిక్ ఇన్ ఛార్జ్ శ్రీమతి టి. కనక లక్ష్మి , కళాశాల కామర్స్ విభాగము ఎచ్ ఓ డి టి. ఉదయ్ కుమార్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని విద్యార్థులను అభినందించడం జరిగినది.

# ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ర్యాలీ నిర్వహించిన ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థులు తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరం

## డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు




కాకినాడరాయల్ జర్నలిజం ఆగస్టు 04 : ఆదిత్య డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీని నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు మాట్లాడుతూ తల్లిపాలు అమృతం వంటివని, తల్లి బిడ్డకు పాలు ఇవ్వడం వలన శిశువు ఎదుగదలకే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా మంచిదని అన్నారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ వారు రూపొందించిన 1098 టోల్ ఫ్రీ నంబరు అందరికి తెలియాలని, మహిళలు,పిల్లల అక్రమ రవాణా సమాచారాన్ని ఈ టోల్ ఫ్రీ నంబరుకు అందించాలని విద్యార్థులకు తెలియజేశారు.శిశువు ఆరోగ్యానికి, వ్యాధినిరోధక శక్తి పెంపొందడానికే కాకుండా తల్లి ఆరోగ్యానికి కూడా శ్రేష్టమని అన్నారు. తదుపరి విద్యార్థులు అమ్మపాలు అమృతం అంటూ కళాశాల నుండి శాంతినగర్,కొత్త కాకినాడ, అయెధ్య నగర్ ప్రాంతాలలో ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎన్ ఎస్ ఎస్ బృందాన్ని ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ , ఇంచార్జి మూర్తి, ఎన్. ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి.తేజేశ్వరరావు, డి.అశ్విని,వాలంటీర్లు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి కొడాలి నానికి షాక్..

## పెద్ద సమస్యే వచ్చిందే, చిక్కులు తప్పవా



అమరావతి :మాజీ మంత్రి కొడాలి నాని చిక్కుల్లో పడ్డారు. ఆయనపై 2024లో ఏయూ న్యాయ కళాశాల విద్యార్థిని అంజనప్రియ విశాఖపట్నం త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కొడాలి నాని అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు, లోకేశ్‌లను సోషల్ మీడియాలో దూషించారని ఆమె ఆరోపించారు. దీంతో పోలీసులు ఐటీ యాక్టులోని సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఆదివారం పోలీసులు గుడివాడలో కొడాలి నాని ఇంటికి వెళ్లి 41 %జతీూజ% నోటీసులు ఇచ్చారు.. విచారణకు రావాలని ఆదేశించారు.వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నాని కి విశాఖపట్నం పోలీసులు షాక్ ఇచ్చారు. ఆదివారం 41 సీఆర్‌పీసీ నోటీసులు అందజేశారు.. టీడీపీ అధినేత చంద్రబాబును, ఆయన కుటుంబ సభ్యులను దూషించారని ఆరోపణలు ఉన్నాయి. కొడాలి నాని వారిని కించపరిచేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారని ఫిర్యాదు అందింది. ఈ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. విశాఖకు చెందిన ఎస్.అంజనాప్రియ అనే మహిళ 2024లో త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. చంద్రబాబును దూషిస్తూ, కించపరిచేలా పోస్టులు పెట్టారని ఆమె ఆరోపించారు.. వెంటనే పోలీసులు స్పందించారు. సెక్షన్ 351(4), 352, 353(2), 196(1), బీఎన్ఎస్ 467, ఐటీ చట్టం కింద కొడాలి నానిపై కేసు నమోదు చేశారు. చంద్రబాబును దూషించినందుకే ఈ నోటీసులను గుడివాడకు వెళ్లి కొడాలి నానికి అందజేశారు.గుడివాడలో కొడాలి నానిని వరుసగా కేసులు వెంటాడుతున్నాయి.. కొడాలి నానిపై గుడివాడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఒక కేసు ఉంది. మద్యం గోడౌన్ కేసులో బెదిరింపులకు పాల్పడినందుకు, వాలంటీర్లతో రాజీనామా చేయించినందుకు ఆయనపై గుడివాడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. టీడీపీ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావుపై పెట్రోల్ దాడి కేసులో ఆయన ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఈ కేసులో సంతకం చేయడానికి హైదరాబాద్ నుంచి గుడివాడ వచ్చిన ఆయనకు విశాఖపట్నం పోలీసులు నోటీసులు అందజేశారు. విశాఖ త్రీటౌన్ ఎస్ఐ సంతోష్ తన సిబ్బందితో వచ్చి కొడాలి నానికి నోటీసులు అందజేశారు.మాజీ మంత్రి కొడాలి నాని కొద్ది నెలల క్రితం అనారోగ్యానికి గురయ్యారు.. హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. ఆ తర్వాత మెరుగైన వైద్యం కోసం ముంబైకు తరలించారు.. అక్కడ కీలకమైన సర్జరీ కూడా నిర్వహించారు. ఆస్పత్రిలో కోలుకున్న తర్వాత ముంబై నుంచి హైదరాబాద్ తిరిగొచ్చారు.. ప్రస్తుతం అక్కడే ఉంటున్నారు. ఇప్పటికే కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ అయ్యాయి. అయితే ఓ కేసు విషయంలో పోలీస్ స్టేషన్‌లో సంతకం చేయడం కోసం కొడాలి నాని గుడివాడకు వెళుతున్నారు.

# తిరుమలలో ఇలా జరగడం విచిత్రంగా ఉందే..

## చాలా రోజుల తర్వాత, ఏమైందంటే



అమరావతి : తిరుమల శ్రీవారిని దర్శించుకునే భక్తుల సంఖ్య పెరుగుతోంది. ఈ క్రమంలో టీటీడీ తీసుకుంటున్న చర్యలతో భక్తుల సంఖ్య పెరిగింది. గతేడాది జులై నెలతో పోలిస్తే.. ఈ ఏడాది జులై నెలలో భక్తుల సంఖ్యలో పెరుగదల కనిపించింది. ఇటీవల కాలంలో దర్శనాల విషయంలో కూడా అనేక మార్పులు చేసిన సంగతి తెలిసిందే. ఎంత భక్తుల రద్దీ ఉన్నా సరే టీటీడీ తీసుకుంటున్న సమర్థవంతమైన నిర్ణయాలతో ఇబ్బందులు లేకుండా పోతున్నాయి.%తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటున్నారు. భక్తులు కనీసం ఏడాదికి ఒకసారైనా శ్రీవారిని దర్శించుకోవాలని అనుకుంటారు. కొందరు కష్టనష్టాలను దాటుకుని స్వామివారిని చూడాలని భక్తులు తిరుమలకు వస్తారు.. ఆ స్వామివారిని దర్శించుకుని ఆనందపడతారు. టీటీడీ ఇటీవల కాలంలో తిరుమలలో క్యూలైన్, క్రౌడ్ మేనేజ్‌మెంట్ ద్వారా రద్దీని గమనిస్తోంది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తోంది. దీని ఫలితంగా 2024 జులైలో 22,13,330 మంది శ్రీవారిని దర్శించుకుంటే.. 2025 జులైలో ఆ సంఖ్య 23,76,949కి పెరిగింది. అంటే 1,63,619 (7.40%) మంది భక్తులు ఎక్కువయ్యారు.. లడ్డూల ఉత్పత్తి కూడా 19.63 శాతం పెరిగింది. ఈ ఏడాది వేసవి సెలవుల తర్వాత భక్తుల రద్దీ పెరిగింది.. అయినా టీటీడీ అన్ని ఏర్పాట్లు చేసింది. అందుకే భక్తుల సంఖ్యతో పాటు సేవలు కూడా పెరిగాయి.గతంలో క్యూలైన్ల పర్యవేక్షణ సరిగా లేకపోవడంతో రద్దీ ఎక్కువగా ఉండేది. శ్రీవాణి టికెట్లు ఉన్న భక్తులకు అదే రోజు దర్శనం కల్పిస్తున్నారు. దీనితో గదుల కోసం రద్దీ తగ్గింది. క్యూలైన్లలో సౌకర్యాలు పెంచడంతో రద్దీని నియంత్రిస్తున్నారు. ఆలయానికి వచ్చే ప్రతి భక్తుడి వివరాలు నమోదు చేస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లోని భక్తులను ఫ్రీజోన్‌లకు తరలిస్తున్నారు. తోపులాటలు జరగకుండా చూస్తున్నారు. లైన్లలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. అధిక రద్దీ ఉంటే భక్తులను ముందుగానే హెచ్చరిస్తున్నారు. రద్దీ పెరిగిన సమయంలో భక్తులు రోడ్లపై ఇబ్బందులు పడకూడదని టీటీడీ భావించింది.. అందుకే నాలుగు పీఏసీల్లో అవసరమైన అన్ని వసతులు కల్పిస్తున్నారు.తిరుమల శ్రీవారి ఆలయంలో గురువారం జరిగే తిరుప్పావడ, శుక్రవారం జరిగే అభిషేకం సేవలను త్వరగా పూర్తి చేస్తున్నారు. దీంతో భక్తులు శ్రీవారిని సులభంగా దర్శించుకుంటున్నారు. అలాగే గతంలో ఉదయం 5 గంటలకు మొదలయ్యే బ్రేక్ దర్శనం.. ఇప్పుడు ఉదయం 5.45 గంటలకు మొదలవుతోంది. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈ మార్పు అమల్లోకి వచ్చింది. తిరుమల శ్రీవారి దర్శనం ఉదయం 10-11 గంటలలోపు ముగుస్తుండటంతో సర్వదర్శనం చేసుకునే భక్తులకు ఎక్కువ సమయం దొరుకుతోంది. ప్రసాదాల కొరత రాకుండా రోజూ మూడు లక్షల లడ్డూల బఫర్ స్టాక్ ఉంచుతున్నారు. తిరుమలలో చాలా రోజుల తర్వాత ఇలాంటి సీన్లు కనిపిస్తున్నాయి.. ఇలా జరగడం కాస్త విచిత్రంగానే ఉందని చెప్పాలి.'అన్నమయ్య జిల్లా తరిగొండ శ్రీ లక్ష్మీ నరసింహస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా ధ్వజస్వంభ జీర్ణోద్ధరణ చేపట్టారు. శుక్రవారం వేకువ జామున స్వామి వారిని సుప్రభాతంతో మేల్కొలిపి, నివేదన, బలిహరణ, తోరణ ధ్వజ కుంభ ఆరాధనము, మూలవర్లకు అభిషేకం, అలంకరణ, హెూమం నిర్వహించారు. అనంతరం ప్రాణ ప్రతిష్టాహ వనము, మహా పూర్ణాహుతి, నివేదన, ధ్వజస్తంభ నిర్మూలన, బింబ, అగ్ని కుండ ప్రదక్షణ, ధ్వజస్తంభ ఉద్వాసనలు, మహా నివేదన, గర్భగుడిలోకి ప్రవేశం, ధ్వజస్తంభం జీర్ణోద్ధరణ, ఆచార్య మర్యాద, తీర్థప్రసాద గోష్ఠి చేపట్టారు. టిటిడి ఆగమ సలహాదారులు శ్రీమాన్ కాండూరి శ్రీనివాసాచార్య స్వామి ఆధ్వర్యంలో పాంచరాత్ర ఆగమోక్తంగా ధ్వజస్తంభ జీర్ణోద్ధరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కంకణ భట్టర్ శ్రీ కె. ధనుష్ భట్టర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో శ్రీమతి వరలక్ష్మి, అర్చకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు' అని టీటీడీ తెలిపింది.

# ఏపీలో కొత్త నేషనల్ హైవే రూ.2500 కోట్లతో..

## ఈ రూట్‌లోనే నాలుగు లైన్లుగా.. ఆ జిల్లా దశ తిరిగింది




అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి నిర్మాణ అంచనా వ్యయం రూ.2500 కోట్లకు చేరింది. కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో అంచనాలు పెరిగాయి. రహదారిని నాలుగు లేన్లుగా విస్తరించనున్నారు. పాలకొల్లు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి ఎత్తును పెంచారు. కొత్త అంచనాలతో డీపీఆర్ సిద్ధమవుతోంది. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు. మార్చిలోపు ఆమోదం రాకుంటే ప్రతిపాదన మొదటికి వస్తుంది.ఏపీలో కీలకమైన ఆకివీడు-దిగమర్రు మధ్య నేషనల్ హైవే-165 జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ ఈ విషయాన్ని శనివారం ప్రకటించారు.. ఈ ఏడాదిలోనే పనులు ప్రారంభిస్తామని గడ్కరీ తెలిపారు. రూ.2500 కోట్ల అంచనా వ్యయంతో 45 కిలోమీటర్ల మేర ఈ రహదారిని నిర్మిస్తారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ చొరవతో ఈ ప్రాజెక్టుకు అనుమతి లభించింది.. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు. గత 10 నెలలుగా ఈ ప్రాజెక్టు కోసం ఎంతో కష్టపడ్డామన్నారు. ఆకివీడు మండలం అజ్జమూరు నుండి కాళ్ల మండలం వరకు జాతీయ రహదారి నిర్మాణం కోసం భూసేకరణ చేస్తున్నారు. 172.9235 హెక్టార్ల భూమిని సేకరించనున్నారు. మే నెలలో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఈ హైవే 'కొలనపల్లి, సీసలి, జక్కరం, పెద అమిరం, వేంపాడు, కోపల్లె' మీదుగా వెళ్తుంది.ఆకివీడు - దిగమర్రు మధ్య జాతీయ రహదారిని నిర్మించడానికి గతంలో రూ.2400 కోట్లు అనుకున్నారు.. ఇప్పుడు ఆ మొత్తాన్ని పెంచారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ చొరవతో పెరిగిన అంచనాలకు కేంద్రం సూత్రప్రాయంగా ఆమోదం తెలిపింది. హైవే నిర్మాణంలో కొన్ని మార్పులు చేశారు.. దానిని నాలుగు లేన్లుగా విస్తరించాలని నిర్ణయించారు. ఈ క్రమంలోనే అంచనాలు పెరిగాయంటున్నారు.ఆకివీడు-దిగమర్రు జాతీయ రహదారి ప్రాజెక్టుకు గతంలో రూ.2400 కోట్లతో అంచనాలు వేయగా.. తాజాగా మరో రూ.100 కోట్లు పెరిగింది. దీంతో కొత్త అంచనాలతో డీపీఆర్ (సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక) మళ్లీ సిద్ధం చేస్తున్నారు. ఆకివీడు, కాళ్ల, భీమవరం రూరల్ మండలాల మీదుగా ఈ హైవే కొత్త అలైన్‌మెంట్‌కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ హైవేలో పాలకొల్లు వద్ద ఆర్‌వోబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) నిర్మించాల్సి ఉంటుంది.. మొదట ఏడు మీటర్ల ఎత్తులో ఆర్‌వోబి అనుకున్నారు.. కానీ కొత్త నిబంధనల ప్రకారం 8 మీటర్లు ఉండాలని కేంద్రం చెప్పింది. అందుకే దాన్ని సరిచేసి కొత్తగా డీపీఆర్ పంపారు.అంతేకాదు ఈ హైవేకు సంబంధించి సిమెంట్, స్టీలు, మెటల్, కూలీల ఖర్చులను లెక్కిస్తున్నారు.. ధరలు పెరగడంతో వాటిని బట్టి కొత్త అంచనాలు వేస్తున్నారు. అలాగే కేంద్రం కొత్తగా కొన్ని మార్పులు చెప్పడంతో అంచనా వ్యయం పెరిగింది. ఈ క్రమంలో వ్యయం రూ.2500 కోట్లకు పెరిగింది. ఈ మేరకు మరో వారంలో కొత్త %ఙూ=%ను కేంద్రానికి పంపనున్నారు. కేంద్రం ఆమోదం తెలిపితే వెంటనే టెండర్లు పిలుస్తారు.. ఒకవేళ మార్చిలోపు టెండర్లకు ఆమోదం రాకపోతే, ఈ ప్రతిపాదన మొదటికి వస్తుంది అంటున్నారు.వాస్తవానికి ఈ హైవేను రెండు లైన్లుగా నిర్మించాలని భావించారు.. కానీ ఆ తర్వాత నాలుగు లైన్లుగా విస్తరించేందుకు నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కొత్త %ఙూ=% ఆమోదంపై కేంద్రమంత్రి వర్మ దృష్టి పెడతారని భావిస్తున్నారు. కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా నివేదికలో మార్పులు చేసి పంపుతున్నారు.

# ఏపీలో కొత్త రైల్వే లైన్.. ఆ రూట్‌లో తొలిసారి పరుగులు తీసిన రైలు.. కొత్త రైల్వే స్టేషన్ రెడీ, ఫుల్ జోష్



అమరావతి ప్రకాశం జిల్లా ప్రజలకు శుభవార్త. నడికుడి-శ్రీకాళహస్తి రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. కనిగిరి వాసుల 30 ఏళ్ల కల త్వరలో నెరవేరనుంది. రైల్వే అధికారులు నడికుడి నుండి కనిగిరి వరకు ట్రయల్ రన్ నిర్వహించారు. కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర పనులు వేగంగా పూర్తి చేశారు. నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. ఈ రైల్వే లైన్ అందుబాటులోకి వస్తే ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో నడికుడి-శ్రీకాళహస్తి మధ్య కొత్త రైలు మార్గం పనులు ఊపందుకున్నాయి.. ప్రకాశం జిల్లావాసుల కల నెరవేరే దిశగా పనులు కొనసాగుతున్నాయి. దర్శి, పొదిలి ప్రాంతంలో ట్రాక్ పనులు పూర్తికాగా.. ప్రస్తుతం కనిగిరి వరకు ట్రాక్ పనులు వెళ్లాయి. దర్శి, పొదిలిలో రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు ముగింపు దశకు రాగా.. కనిగిరి రైల్వే స్టేషన్ పనుల్లో స్పీడ్ పెంచారు. ఏడాదిన్నర క్రితం వరకు నత్తనడకన సాగిన ఈ పనులు మరింత వేగంగా జరుగుతున్నాయి. భూసేకరణ సమస్యలు తీరడంతో పనులు త్వరగా పూర్తి చేశారు. తాజాగా రైల్వే అధికారులు నడికుడి నుండి కనిగిరి వరకు ట్రయల్ రన్ నిర్వహించారు.కనిగిరి, పామూరు మండలాల మధ్య 50 కిలోమీటర్ల మేర నిర్మాణ పనులు చాలా వేగంగా పూర్తి చేశారు రైల్వే అధికారులు. దీంతో నడికుడి నుంచి కనిగిరి ప్రాంతం వరకు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. దీంతో మూడు దశాబ్దాలుగా కనిగిరి ప్రజలు ఎదురు చూస్తున్న కల త్వరలో నెరవేరనుంది. కనిగిరి మండలంలోని యడవల్లి, పోలవరం, కలగట్ల దగ్గర రైల్వే స్టేషన్లు, సిబ్బంది క్వార్టర్ల పనులు కూడా పూర్తయ్యాయి. వాస్తవానికి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రాంతంలో ఐదేళ్ల క్రితమే రైలు కూత వినిపించాల్సి ఉన్నా.. గత ప్రభుత్వం పట్టించుకోలేదనే విమర్శలు ఉన్నాయి. భూములు, ఇళ్ల స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం ఇవ్వలేదు.. ఇతర సమస్యలను పరిష్కరించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరించారనే ఆరోపణలు వచ్చాయి.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక స్థానికంగా ఉన్న ప్రజా ప్రతినిధుల చొరవడంతో పనులు వేగంగా జరిగాయి. ఈ మేరకు భూమిని కోల్పోయిన వారికి పరిహారం కింద రూ.7 కోట్లు చెల్లించారు. ఆగిపోయిన బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేశారు. ప్రస్తుతం పామూరు మండలంలోని రావిగుంటపల్లి వరకు రైల్వే ట్రాక్ సిద్ధమైంది. అందుకే అధికారులు రైలు ఇంజిన్‌తో ట్రయల్ రన్ నిర్వహించారు. త్వరలోనే కనిగిరికి రైలు వస్తుందని ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. అతి త్వరలోనే కనిగిరి ప్రజల రైలు కల నెరవేరుతుంది అంటున్నారు. ఇప్పటికే దర్శి, పొదిలి వరకు విజయవంతంగా ట్రయల్ రన్ నిర్వహించారు.ఈ నడికుడి-శ్రీకాళహస్తి మధ్య కొత రైలు మార్గం అందుబాటులోకి వస్తే హైదరాబాద్ నుంచి తిరుమలకు త్వరగా వెళ్లొచ్చని చెబుతున్నారు. హైదరాబాద్ నుంచి చెన్నై వైపు కూడా త్వరగా వెళ్లొచ్చు.. మరిన్ని రైళ్లు కూడా అందుబాటులోకి వస్తాయంటున్నారు. ప్రస్తుతం ప్రకాశం జిల్లాలో పనులు చేపడుతుండగా.. త్వరలోనే నెల్లూరు జిల్లాలో కూడా పనులు ప్రారంభించాలని భావిస్తున్నారు.. ఈ మేరకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. నెల్లూరు జిల్లాలో పనులు పూర్తి చేసి.. శ్రీకాళహస్తి వరకు పనుల్ని క్లియర్ చేయాలనుకుంటున్నారు.

# ఏపీలో ఎన్నాళ్లకెన్నాళ్లకు.. అనుకున్నది సాధించిన పవన్ కళ్యాణ్, తొలి సక్సెస్‌తో ఫుల్ జోష్



అమరావతి :ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అనుకున్నది సాధించారు.. ఎన్నో ఏళ్ల సమస్యకు చెక్ పెట్టారు. ఈ మేరకు కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని ఏపీకి తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఏనుగులతో తొలి ఆపరేషన్‌ను విజయవంతం చేశారు. ఈ మేరకు చిత్తూరు జిల్లా పలమనేరు ప్రాంతంలో ఏనుగుల గుంపును కట్టడి చేసి తిరిగి అడవిలోకి జాగ్రత్తగా తరిమేశారు.ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతమైంది. మొట్ట మొదటిసారిగా చిత్తూరు జిల్లా పలమనేరు అడవి ప్రాంతంలో శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు కుంకీ ఏనుగులు గస్తీ నిర్వహించాయి. పలమనేరు అడవిలో 8 ఏనుగుల గుంపు తిరుగుతున్నట్టు సమాచారం రావడంతో అటవీ శాఖ అధికారులు అప్రమత్తమయ్యారు. కృష్ణ, జయంత్, వినాయక్ అనే కుంకీ ఏనుగులను ఆ ప్రాంతానికి తరలించారు. కుంకీ ఏనుగుల్ని తీసుకెళ్లారు.. శిక్షకులు వాటికి తగిన సూచనలు చేశారు. టేకుమంద ప్రాంతంలో ఏనుగుల గుంపు కనపడింది.. కుంకీ ఏనుగులు వాటిని పంట పొలాల వైపు రాకుండా అడ్డుకున్నాయి.. వాటిని అడవిలోకి మళ్లించాయి. గుంపులో ఒక చిన్న ఏనుగు (గున్న ఏనుగు) ఉండటంతో మళ్లించడం కష్టమైందని పలమనేరు డీఎఫ్‌వో వేణుగోపాల్ తెలిపారు.చిత్తూరు, తిరుపతి, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఏనుగులు పంట పొలాలను నాశనం చేస్తున్నాయి. అలాగే పంటల్ని కాపాడుకునే ప్రయత్నంలో పొలాల వైపు వెళ్లిన రైతులపై కూడా దాడి చేసి చంపేస్తున్నాయి. ఈ క్రమంలో ఏనుగుల్ని కట్టడి చేయడానికి కర్ణాటక నుంచి కుంకీ ఏనుగుల్ని తీసుకురావాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిర్ణయం తీసుకున్నారు.. వెంటనే కర్ణాటక ప్రభుత్వాన్ని ఒప్పించి ఏనుగుల్ని తీసుకొచ్చారు. వీటిని కర్ణాటక నుంచి పలమనేరులోని ఎలిఫెంట్ హబ్‌కు తరలించి అక్కడ కర్ణాటకకకు చెందిన మావటిలతో శిక్షణ ఇప్పించారు.. ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్ మావటీలకు వాటి సంరక్షణ బాధ్యతల్ని చూస్తున్నారు. తాజాగా కుంకీ ఏనుగుల తొలి ఆపరేషన్ విజయవంతం అయ్యింది.గతవారం తిరుమలకు కాలినడకన వెళ్లే శ్రీవారి మెట్టు మార్గంలో కూడా ఏనుగుల గుంపు సంచారం కలకలం రేపింది. ఈ క్రమంలో శ్రీవారి మెట్టు మార్గంలో భక్తులు జాగ్రత్తగా ఉండాలని తిరుపతి సబ్ డీఎఫ్‌వో సూచించారు. భాకరాపేట ఎలిఫెంట్ టాస్క్‌ఫోర్స్(ఈటీఎఫ్)తో కలిసి శ్రీవారి మెట్టు మార్గంలో పర్యటించారు. రంగంపేట దగ్గరలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర 10 ఏనుగుల గుంపును ఈటీఎఫ్ గుర్తించింది. అవి పంటలపై దాడి చేశాయని కూడా కనుగొన్నారు. భద్రత కోసం బుధవారం ఉదయం 6 గంటలకు శ్రీవారిమెట్టు మార్గాన్ని తాత్కాలికంగా మూసివేశారు. ఏనుగులను అడవిలోకి పంపిన తర్వాత, ఉదయం 7 గంటలకు భక్తులను తిరిగి అనుమతించారు. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష చేశారు.. అధికారులకు కొన్ని సూచనలు చేశారు.చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల గుంపుల సంచారంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమీక్ష నిర్వహించారు. ఏనుగులు పంట పొలాలను ధ్వంసం చేయడం, ఒక రైతు మరణించడం వంటి ఘటనలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ శాఖ సిబ్బంది గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఏనుగులు పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు ఆయనకు వివరాలు అందించారు. చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏనుగుల గుంపులు ఎక్కువగా తిరుగుతున్నాయని.. దీనిపై అటవీ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పవన్ కళ్యాణ్ ఆదేశించారు. ఆయన అటవీ శాఖ ఉన్నతాధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఏనుగుల గుంపుల కదలికలు, పంట నష్టం, రైతు మరణం వంటి విషయాలపై సమీక్షించారు.చంద్రగిరి నియోజకవర్గంలో ఏనుగులు పొలాలను నాశనం చేశాయని.. ఈ ఘటనపై అధికారులు పవన్ కళ్యాణ్‌కు సమాచారం ఇచ్చారు. కళ్యాణి డ్యామ్ దగ్గరలోని సత్యసాయి ఎస్టీ కాలనీ వద్ద పొలాలు, తోటలను తొక్కివేశాయని.. ఏనుగుల కదలికలను డ్రోన్ కెమెరాల ద్వారా గమనిస్తున్నామని అధికారులు తెలిపారు. అటవీ శాఖ సిబ్బంది గ్రామాలలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలి.. ప్రజలను అప్రమత్తం చేస్తూ ఉండాలి. ఏనుగులు ఏ మార్గంలో వెళ్లే అవకాశం ఉందో గుర్తించి, ఆ గ్రామస్తులను అప్రమత్తం చేయాలని సూచించారు. దీనికోసం గ్రామాల వారీగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి, ముందుగా హెచ్చరికలు పంపాలి' అని పవన్ కళ్యాణ్ సూచనలు చేశారు. మొత్తానికి అడవి ఏనుగులు పంటల వైపు రాకుండా కుంకీ గజరాజులు అడ్డుకున్నాయి.. తొలి మిషన్ సక్సెస్ కావడంతో రైతులు ఆనందంలో ఉన్నారు.

# టీడీపీకి బీజేపీ చీఫ్ బిగ్ ట్విస్ట్




అమరావతి :ఎన్డీఏ కూటమిలో కీలక మలుపు. తెలంగాణలో ఎన్డీఏ విస్తరణ అంశం పైన బీజేపీ చీఫ్ కీలక అంశం వెల్లడించారు. 2024 ఎన్నికల ముందు టీడీపీ – జనసేన ఎన్డీఏ కూటమిలో చేరాయి. కేంద్రంలో – ఏపీలో ప్రభుత్వంలో బీజేపీ భాగస్వామిగా ఉంది. తెలంగాణలోనూ కూటమి విస్తరణ పైన కొంత కాలంగా చర్చ జరుగుతోంది. గ్రేటర్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలనే ప్రతిపాదన పైన ఢిల్లీ స్థాయిలో అంచనాలు వ్యక్తం అయ్యాయి. జూబ్లీహిల్స్ బై పోల్ తో సహకారం పైన స్థానిక నేతలు ఆసక్తి చూపారు. కాగా, ఇప్పుడు బీజేపీ చీఫ్ అసలు విషయం తేల్చి చెప్పారు.ఏపీలో సక్సెస్ అయిన ఎన్డీఏ కూటమి ఫార్ములా తెలంగాణలోనూ అమలు చేయాలనే ప్రతిపాదన కొంత కాలంగా చర్చల్లో ఉంది. తెలంగాణలో పార్టీ పూర్వ వైభవం దిశగా చర్యలు ఉంటాయని ఇప్పటికే పార్టీ అధినేత చంద్రబాబు పలు మార్లు చెప్పుకొచ్చారు. గతంలో బీజేపీతో జనసేన సైతం కలిసి పని చేసింది. త్వరలో గ్రేటర్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మూడు పార్టీలు కలిసి పోటీ చేస్తే కలిసి వస్తుందని లెక్కలు వేసారు. గ్రేటర్ పరిధిలోని ఓటర్లు.. సామాజిక – ప్రాంతీయ సమీకరణాలు గ్రేటర్ లో పాగా వేసేందుకు మేలు చేస్తుందని భావించారు. దీనికి ముందే జరిగే జూబ్లీ హిల్స్ అసెంబ్లీ బై పోల్ లో కలిసి పని చేయాలనే ప్రతిపాదన తెర పైకి వచ్చింది.ఇదే సమయంలో తెలంగాణలో టీడీపీ – జనసేనతో పొత్తు పై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్ర రావు తేల్చి చెప్పారు. ఏపీలో మాదిరిగా తెలంగాణలో బీజేపీకి పొత్తులు ఉండవని వెల్లడించారు. టీడీపీ, జనసేన సహా ఏ పార్టీతోనూ తెలంగాణలో పొత్తు ఉండదంటూ స్పష్టం చేశారు. తెలంగాణ లో బీజేపీ ఒంటరిగానే పోరాడుతుందని రాంచందర్‌రావు తేల్చి చెప్పారు.ఏపీలో రాజకీయం వేరు అక్కడ పరిస్థితులు వేరు, కానీ తెలంగాణా రాజకీయం వేరు పరిస్థితులు వేరుగా చూడాలని పేర్కొన్నారు. గతంలో టీడీపీ, కాంగ్రెస్ కు మద్దతిచ్చిన అంశాన్ని గుర్తు చేసారు. పార్టీ కేడర్ కష్టంతో తెలంగాణలో బీజేపీ ఎదిగిందని.. ఎవరి మద్దతుతోనూ ముందుకు వెళ్లలేమని వివరించారు. ఎన్నిక లు ఏవి వచ్చినా బీజేపీ ఒంటరిగానే పోటీ చేస్తుందని స్పష్టం చేసారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలుగా ఆ రెండు పార్టీలను గౌరవిస్తామని... తెలంగాణలో పొత్తు కు అవకాశం లేదని తేల్చి చెప్పారు.

# ఏపీకి వరాలిచ్చిన కేంద్రం..తెలంగాణపై వివక్ష ఎందుకు..?



అమరావతి :కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల పట్ల సమానంగా వ్యవహరించాలి. కానీ, ఆంధ్రప్రదేశ్‌కు భారీగా నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేస్తున్న కేంద్రం, తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందన్న విమర్శలు తీవ్రమవుతున్నాయి. జాతీయ రహదారుల ప్రాజెక్టుల విషయంలో ఈ వైఖరి స్పష్టంగా కనిపిస్తున్నది. తాజాగా, కేంద్ర ఉపరితల రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఏపీ పర్యటన ఈ చర్చకు మరింత బలం చేకూర్చింది.శనివారం ఏపీలోని మంగళగిరికి వచ్చిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అనేక కీలక ప్రకటనలు చేశారు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్‌లో రూ.2.5 లక్షల కోట్ల విలువైన రోడ్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి నాటికి మరో రూ.లక్ష కోట్ల పనులు ప్రారంభిస్తామని ఆయన హామీ ఇచ్చారు. అంతేకాకుండా, వచ్చే రెండేండ్లలో ఏపీలోని రోడ్లను అమెరికా రోడ్ల మాదిరిగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. ఈ ప్రకటనలు ఆ రాష్ట్ర ప్రజల్లో హర్షం వ్యక్తంచేసినా, తెలంగాణ పట్ల కేంద్రం వైఖరిని విమర్శించే వారికి ఇది ఒక బలమైన ఆయుధంగా మారింది.ఏపీలో రికార్డు స్థాయిలో నిధులు, ప్రాజెక్టులు మంజూరవుతుండగా,తెలంగాణలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదాలు లభించడం లేదు.ప్రాంతీయ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్): హైదరాబాద్ చుట్టూ ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన ప్రాంతీయ రింగ్ రోడ్డు ప్రాజెక్టు (ఆర్‌ఆర్‌ఆర్)కు ఇంకా కేంద్ర క్యాబినెట్ నుంచి అనుమతులు లభించలేదు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన భూసేకరణ, నిధుల కేటాయింపు ప్రక్రియ ఆలస్యమవుతుండటంతో ఆశించిన ప్రగతి కనిపించడం లేదు.హైదరాబాద్–బెంగళూరు ఎలివేటెడ్ కారిడార్: హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌లో భాగంగా, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి కర్నూలు సరిహద్దు వరకున్న అటవీ ప్రాంతంలో సుమారు 60 కిలోమీటర్ల మేర ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి కేంద్రం గతంలోనే అంగీకరించింది. కానీ, ఈ ప్రాజెక్టుకు కూడా ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. దీని ఆలస్యం ట్రాఫిక్ సమస్యలను తీవ్రం చేస్తున్నది.రాష్ట్ర రహదారుల అప్‌గ్రేడేషన్: తెలంగాణలో సుమారు 1,600 కిలోమీటర్ల మేర ఉన్న 16 ప్రధాన రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత కొంతకా లంగా కేంద్రానికి విజ్ఞప్తి చేస్తున్నా ఎలాంటి స్పందన లేదు. ఈ రహదారులు అధ్వానంగా మారడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.రాజకీయ కారణాల వల్లే ఈ వివక్ష చోటుచేసు కుంటుందన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కేంద్రంలోని ఎన్‌డీఏ ప్రభుత్వానికి తెలుగుదేశం పార్టీ మద్దతు ఇస్తున్నందున ఏపీకి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అధికార వర్గాలు ఆరోపిస్తున్నాయి. ప్రస్తుతం ఏపీలో 8,700 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండ గా, తెలంగాణలో కేవలం 4,983 కిలోమీటర్ల రహదారులు మాత్రమే ఉన్నాయి. ఇది కూడా వివక్షకు మరో నిదర్శనంగా నిలుస్తున్నది.మొత్తానికి అన్ని రాష్ట్రాలను సమాన దృష్టితో చూడాల్సిన కేంద్రం, రాజకీయ సమీకరణాల ఆధారంగా నిధులు కేటాయించడం, ప్రాజెక్ట్ లకు ఆమోదం తెలపడం సరికాదన్న అభిప్రాయాలు బలంగా వినిపిస్తున్నాయి. తెలంగాణ వంటి కీలక రాష్ట్రం యొక్క మౌలిక సదుపాయాల అవసరాలను తీర్చడం ద్వారా మాత్రమే కేంద్ర ప్రభుత్వం తన సమన్యాయ పాలనను నిరూపించుకోగలదు. తెలంగాణ ప్రజల ఆకాం క్షలకు, అవసరాలకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాల్సిన అవసరం ఉంది.

# ఉచిత బస్సు అమలు వేళ కీలక పరిణామాలు - ప్రభుత్వంపై ఒత్తిడి



అమరావతి :ఏపీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు పథకం అమలుకు సిద్దమైంది. ఈ నెల 15వ తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానుంది. ఇప్పటికే ప్రయాణానికి వీలుగా బస్సుల ఖరారు.. నిబంధనల పైన ఆర్టీసీ తుది కసరత్తు చేసింది. 6వ తేదీన జరిగే కేబినెట్ భేటీలు మార్గదర్శకాల పైన అధికారికంగా ఆమోద ముద్ర వేయనున్నారు. కాగా, ఉచిత బస్సు అమలుకు సర్వం సిద్దం అవుతున్న వేళ కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. ప్రభుత్వం పైన ఒత్తిడి పెంచే కార్యాచరణ మొదలైంది. మరి.. ప్రభుత్వం ఏం చేయబోతోంది.. ఏం జరగనుంది..ఈ నెల 15వ తేదీ నుంచి ప్రభుత్వం ఉచిత బస్సు అమలుకు సిద్దం అవుతున్న వేళ అటు ఆటో కార్మికులు.. ఇటు ఆర్టీసీ సిబ్బంది కీలక డిమాండ్లు తెర మీదకు తెచ్చారు. జీవో నెంబర్ 21 విత్ డ్రా చేసుకోవాలని ఆటో కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. తాము ఉచిత బస్సు పథకం అమలుకు వ్యతిరేకం కాదని చెబుతూనే.. తమకు రూ 15 వేలు చొప్పున ఆర్థిక సాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.ఆన్ లైన్ ఆటో రైడర్లను నియంత్రించాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఆటో డ్రైవర్ల కు రూ 10 వేలు చొప్పున ఆర్థిక సాయం పైన ఎన్నికల సమయంలో హామీ ఇచ్చింది. ఉచిత బస్సు పథకం అమలు సమయాన ఆటో డ్రైవర్లకు చెల్లించే విధంగా కసరత్తు జరుగుతోంది. అయితే, ఆటో డ్రైవర్లు నిరసనకు దిగటం.. రూ 15 వేలు డిమాండ్ చేయటంతో ప్రభుత్వం ఏం చేయబోతుంది అనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది.ఇదే సమయంలో ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన సెటిల్‌మెంట్ బకాయిల సమస్యలతో పాటు ఆర్టీసీ ఆస్తులను కాపాడాలని కోరుతూ ఈనెల 12, 13 తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనిట్ల వద్ద ధర్నాలు నిర్వహిస్తున్నట్లు ఆర్టీసీ నేషనల్ ఎన్ఎంయూఏ నేతలు ప్రకటించారు.విజయవాడలో కోట్లాది రూపాయల విలువచేసే ఆర్టీసీ స్థలాన్ని ప్రైవేట్ సంస్థలకు కట్టబెట్టే ప్రయత్నం ప్రభుత్వం మానుకోవాలని, పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దంతో, ఇప్పుడు ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న ఉచిత బస్సు పథకం అమలు వేళ... ఈ అంశాల పైన 6వ తేదీన జరిగే కేబినెట్ భేటీలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం కనిపిస్తోంది.ఆటు ఆర్టీసీ యాజమాన్యం పథకం అమలు దిశగా తుది ఏర్పాట్లు చేస్తోంది.

# జగన్ భద్రతకు రంగంలోకి ప్రయివేటు సైన్యం - ఇక నుంచి..!




అమరావతి : మాజీ సీఎం జగన్ కీలక నిర్ణయం తీసుకున్నారు. జగన్ జిల్లాల పర్యటనల వేళ భద్రత పైన పార్టీ లో చర్చ జరుగుతోంది. తాజాగా జరిగిన పీఏసీ సమావేశంలోనూ జగన్ భద్రత పైన పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేసారు. పోలీసుల నుంచి సరైన భద్రత కల్పించటం లేదని.. భద్రతా పరంగా జాగ్రత్తగా ఉండాలని నేతలు సూచించారు. దీంతో, పార్టీ నేతలు జగన్ కు ప్రయివేటు సెక్యూరిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. జిల్లాల పర్యటనలో ఈ ప్రయివేటు సిబ్బంది జగన్ భద్రతా బాధ్యతలను చూసుకోనున్నారు.మాజీ ముఖ్యమంత్రి జగన్ జిల్లాల పర్యటన వేళ సరైన భద్రత కల్పించటం లేదని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు. బంగారు పాళ్యం పర్యటన సమయంలో జగన్ చుట్టూ జనం చేరటం.. జగన్ తో కరచాలనం చేసేందుకు పోటీ పడటం.. తోపులాట చోటు చేసుకోవటం వంటి పరిణామాల పైన పార్టీ నేతలు చర్చించారు. తాజాగా జరిగిన వైసీపీ పీఏసీ సమావేశంలోనూ జగన్ భద్రత పైన ముఖ్య నేతలు పలు సూచనలు చేసారు. మాజీ ముఖ్యమంత్రిగా సరైన భద్రత అందటం లేదనే వాదన పార్టీ నేతలు వినిపించారు. భద్రత కోసం ప్రభుత్వం పైన ఆధారపడకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. జగన్ పర్యటనల వేళ ఆంక్షల పైన చూపిస్తున్న ఆసక్తి.. భద్రత విషయంలో లేదని పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు.దీంతో, ఇప్పుడు జగన్ కు ప్రయివేటు సిబ్బందితో సెక్యూరిటీ కల్పించాలని పార్టీ నిర్ణయించింది. ఈ మేరకు కొత్తగా 40 మందితో భద్రత కల్పించనున్నారు. ఇప్పటికే పది మంది రిటైర్డ్ ఆర్మీ సిబ్బంది సేవలను జగన్ భద్రత కోసం వినియోగిస్తున్నారు. కొత్తగా ఈ 40 మందితో జగన్ వద్దకు దూసుకొచ్చే వారిని నియంత్రించటం.. రోప్ పార్టీ గానూ వ్యవహరించనున్నారు. జగన్ జిల్లాల పర్యటనల వేళ కారు నుంచి అభివాదం చేస్తుండగా అభిమానులు కారు పైకి ఎక్కుతున్నారు. వీరిని నియంత్రించే బాధ్యత ఈ ప్రయివేటు సెక్యూరిటీకి అప్పగించారు. ఈ ప్రయివేటు సెక్యూరిటీ సేవలు జగన్ డోన్ పర్యటన నుంచి మొదలు అయ్యే అవకాశం ఉంది. ఈ నెల 6న జగన్ డోన్ లో మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన కుమారుడు బుగ్గన అర్జున్ రెడ్డి రిసెప్షన్ కు హాజరు కానున్నారు. అదే విధంగా ఇక నుంచి జరిగే జిల్లాల పర్యట నల్లోనూ ఈ సెక్యూరిటీ వినియోగించాలని డిసైడ్ అయ్యారు.

# మంత్రి తుమ్మల ఫోన్ చోరీ.. అదును చూసి చాలా తెలివిగా కొట్టేశారుగా..!



హైదరాబాద్: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సెల్‌ఫోన్ చోరీకి గురైంది. కరీంనగర్ జిల్లా కేశవపట్నంలో జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫోన్‌ను దొంగలు ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా కరీంపేటలోని ఓ మహిళ వద్ద ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. ఈ దొంగతనంలో ఆమె పాత్రపై పోలీసులు విచారణ జరుపుతున్నారు.తెలంగాణలో సెల్‌ఫోన్ల దొంగతనాలు నిత్యకృత్యమయ్యాయి. రద్దీ ప్రాంతాలు, బస్సులు, రైళ్లు, బహిరంగ సభలను అదునుగా చేసుకుని దొంగలు ఈజీగా చోరీలు చేస్తున్నారు. తెలివిగా ఫోన్‌లను ఎత్తుకెళ్తూ పోలీసులకు సవాలు విసురుతున్నారు. సామాన్య ప్రజల నుంచి ప్రజాప్రతినిధుల వరకు ఎవరికీ ఈ దొంగల బెడద తప్పడం లేదు. తాజాగా, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సెల్‌ఫోన్ చోరీ అయింది. ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. గతంలో రద్దీ ప్రాంతాల్లో ఎక్కువగా దొంగతనాలు జరిగేవి.. కానీ ఇప్పుడు ప్రజాప్రతినిధుల భద్రతా ఏర్పాట్లను సైతం లెక్కచేయకుండా దొంగలు అడ్డూ అదుపూ లేకుండా ఈ చర్యలకు పాల్పడుతున్నారు.వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రిగా ఉన్న తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం (ఆగస్టు 3) కేశవపట్నంలో పర్యటించారు. అక్కడ జరిగిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ముగిసిన తర్వాత ఆయన తన కారులో తిరిగి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే కారు ఎక్కిన తర్వాత.. సెల్‌ఫోన్ చూసుకుంటే కనిపించలేదు. గుర్తు తెలియని వ్యక్తులు రద్దీని అదునుగా భావించి చాకచక్యంగా మంత్రి గారి ఫోన్‌ను దొంగిలించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. మంత్రి సెల్‌ఫోన్ చోరీకి గురికావటంపై సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తమైంది.ఘటన అనంతరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దొంగల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. సెల్‌ఫోన్ సిగ్నల్స్ ఆధారంగా.. కరీంపేట్‌కు చెందిన ఓ మహిళ దగ్గర మంత్రి ఫోన్ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు ఆమె నుంచి ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ దొంగతనంలో ఆమె పాత్ర ఎంతవరకు ఉందనేది ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. పోలీసులు ఆమెను విచారిస్తున్నారు. విచారణ తర్వాత ఆమె వద్దకు సెల్‌ఫోన్ ఎలా వచ్చిందనే విషయంపై స్పష్టత వచ్చే ఛాన్సుంది. కాగా, ఈ ఘటనపై సామాన్యులు సైతం ఆందోళన వ్యక్తం చేశారు. దొంగతనాల కట్టడికి పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఈ కేంద్రాల్లో ఉచితంగా ఫిజియోథెరపీ సేవలు.. వారికి వరంగా మారిన సర్కార్ నిర్ణయం




హైదరాబాద్: తెలంగాణలోని వృద్ధులకు జెరియాట్రిక్ వార్డులు ఎంతో ఉపయోగపడుతున్నాయి. మేలో ప్రారంభమైన ఈ వార్డుల ద్వారా కేవలం రెండు నెలల్లోనే 2.59 లక్షల మంది ఓపీ సేవలు, 32 వేల మంది ఇన్‌పేషెంట్ సేవలు పొందారు. ఇక్కడ ఉచితంగా లభించే ఫిజియోథెరపీ సేవలు వృద్ధులకు ఆర్థికంగా ఊరటనిస్తున్నాయి. ఈ వార్డులే కాకుండా, ప్రభుత్వం ప్రతి గురువారం ప్రత్యేక క్లినిక్‌లు, ఇంటి వద్దకే వైద్య సేవలు వంటి కార్యక్రమాలు చేపట్టి, వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తోంది.తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ వార్డులు గొప్ప వరంగా మారాయి. ఈ ఏడాది మే నెలలో రాష్ట్రంలోని 33 జిల్లాల్లోని బోధనాస్పత్రుల్లో ఈ వార్డులను ప్రారంభించారు. పదేసి పడకలతో ప్రారంభమైన ఈ వార్డులు వృద్ధుల నుంచి విశేష స్పందన పొందుతున్నాయి. వైద్యారోగ్య శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. కేవలం రెండు నెలల కాలంలోనే ఈ జెరియాట్రిక్ వార్డుల ద్వారా లక్షలాది మంది వృద్ధులు వైద్య సేవలు పొందారు.2,59,880 మంది ఓపీ (ఔట్‌పేషెంట్) సేవలు, 32,313 మంది ఇన్‌పేషెంట్ సేవలు, 19,685 మంది ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకున్నారు.ముఖ్యంగా ఆర్థో, ఈఎన్‌టీ, జనరల్ మెడిసిన్, మానసిక వైద్య సేవలు పొందుతున్న వృద్ధుల సంఖ్య ఎక్కువగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. వృద్ధాప్యంలో మోకాళ్లు, ఇతర కీళ్ల నొప్పులు సాధారణ సమస్య. వీటికి ఫిజియోథెరపీ ఎంతో ఉపశమనం కలిగిస్తుంది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో ఒక్కో సెషన్‌కు రూ.500 నుంచి రూ.1000 వరకు ఖర్చవుతుంది. కానీ జెరియాట్రిక్ వార్డుల్లో ఈ సేవలు పూర్తిగా ఉచితంగా లభిస్తున్నాయి. ఇది వృద్ధులకు ఆర్థికంగా ఎంతో ప్రయోజనకరంగా మారింది. జెరియాట్రిక్ వార్డులతో పాటు, వైద్యారోగ్య శాఖ వృద్ధుల కోసం మరిన్ని ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టింది.ఏరియా ఆస్పత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, బస్తీ దవాఖానాల్లో ప్రతి గురువారం వృద్ధుల కోసం ప్రత్యేక క్లినిక్‌లు నిర్వహిస్తున్నారు. పల్లె, బస్తీ దవాఖానాలకు రాలేని వృద్ధులకు ఇంటివద్దకే వెళ్లి వైద్య సేవలు అందించాలని వైద్యశాఖ ఆదేశించింది. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఓపీ, డయాగ్నొస్టిక్ కేంద్రాల వద్ద వృద్ధులకు క్యూలో నిలబడకుండా ప్రత్యేక సేవలు అందించాలని సూచించింది. ఈ వినూత్న కార్యక్రమం తెలంగాణలోని వృద్ధులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందిస్తుందని అధికారులు చెబుతున్నారు.

# India's grand rewrite of communication order

The WAVES summit will drive the country's creative economy through intellectual property creation and develop its M&E infrastructure. It will also help build the industry's capacity to create a skilled workforce for global needs As the final countdown to the WAVES Audio Visual & Entertainment Summit draws near, the moot question remains: how will the global communication ecosystem respond to the vision, challenges, and opportunities unleashed by the four-day summit in Mumbai from 1 May? More than just another gathering, WAVES is a seismic shift. It promises to reorient the way we understand, design, and deliver the future of media and entertainment (M&E). With an architecture built around inclusivity, imagination, and integrated diplomacy, the summit is poised to be a landmark "Communication Moment" for the world.Through its immersive curation of threads, themes, ideas, and tools, WAVES will redraw the boundaries of what M&E can mean in an era marked by disruption and reinvention.At the heart of this transformation lies a compelling proposition: that the summit is not merely about showcasing creativity — it is about systematising it. The real takeaway from WAVES 2025 is not just the exchange of ideas, but the articulation of a futuristic communication order — one that interweaves Commerce, Creativity, Content, and Culture into a coherent, collaborative, and globally relevant vision.From the outset, WAVES has been propelled by an unflinching commitment to innovation and ideation. As the inaugural edition, it places "Communication First" not just as a slogan but as an organising principle. For perhaps the first time, a summit in the M&E space has been imagined as a "Communication Mahakumbh", where continuity meets disruption, and heritage is re-engineered through innovation.The four identified pillars of WAVES — Broadcast & Infotainment, AVGC-XR, Digital Media, and Films — each distinct in their scope, nevertheless converge powerfully in intent and deliverables. Together, they represent a conscious synthesis of old and new, traditional mediums and emerging technologies, global ambitions and local identities.What sets WAVES apart is its ability to harmonise these forces into a dynamic, composite framework. In doing so, it sketches the contours of a new communication order — one led by India, but built for the world. The catalytic force behind this vision has been the launch of Create in India: Season I, an initiative that has electrified the industry with its participatory energy and collaborative ethos.It has thrown open the doors to storytellers, technologists, investors, and policymakers, crafting a rich ecosystem of engagement that mirrors the complexity of the M&E sector itself.The themes and templates curated under this banner are refreshingly forward — looking. They tackle not just today's industry pain points but anticipate tomorrow's cultural, economic, and technological shifts. From decentralisation of narratives and platform-neutral storytelling to immersive formats and multilingual access, WAVES has laid down a clear thesis: the future belongs to those who dare to reimagine.In doing so, it positions India as the Content Hub of the World, a nation not just exporting stories, but shaping the very grammar of global storytelling. The commercial vision that undergirds this ambition is bold and aspirational, showcasing India's intent to lead not only through scale, but through thought leadership.WAVES 2025 emerges at a moment when the "Creator Economy" is reshaping global production — consumption cycles. Here, India is not a passive participant but a proactive architect; fusing its demographic dividend, cultural wealth, and technological prowess into an unbeatable formula for soft power.WAVES is the conduit through which this soft power is being systematised, internationalised, and strategically leveraged.It is not just a summit. It is a signal — a signal that India is ready to anchor the future of M&E diplomacy through stories, ideas, and innovations that resonate across borders.The kinetic current of visibility, opportunity, collaboration, and growth generated by WAVES is designed to have a lasting ripple effect, influencing how future summits around the world are conceived, especially in terms of fostering international tie — ups, cinematic synergies, and media-tech alliances.At its core, WAVES is a think tank in motion — where storytelling meets strategy, policy meets participation, and art meets action. By blurring the lines between entertainment and engagement, it reminds the world that M&E is no longer a side-show to diplomacy. It is diplomacy. In an increasingly multipolar world, cultural influence is power. And the medium through which that power is asserted is communication — fluid, visual, participatory.Through M&E, nations now shape perceptions, steer conversations, and signal intent. WAVES situates India's M&E industry squarely within this strategic frame, projecting it as a potent tool of statecraft and global engagement. The brilliance of WAVES lies in its refusal to chase uniformity. It understands that the future of M&E is not about amplifying one dominant voice but about curating a chorus of perspectives.As the world negotiates climate shifts, social transformations, digital disruptions, and identity politics, storytelling must evolve — from monologue to mosaic.India, with its plurality of languages, genres, and formats, offers a compelling framework for this evolution. WAVES is a celebration of that plurality. It is a staging ground for narratives that are rooted in tradition but responsive to the future – narratives that can travel far, yet stay authentic. In a time where content is everywhere, WAVES is a reminder that context is king.And in this context, India leads not just as a creator, but as a curator of meaning in a fragmented world. To conclude, one of the key objectives of the summit is to have global M&E leaders invest in India.A lot of hard work and thought has gone into WAVES and officials are upbeat about its success. Sanjay Jaju, Secretary, I&B Ministry, said WAVES would be the first-ever global summit covering the entire gamut of the M&E industry.The most promising aspect of WAVES is the interest it has generated across the globe. The international outreach of the summit is evident by a line-up that boasts Adobe CEO Shantanu Narayen, YouTube CEO Neal Mohan, Instagram Head Adam Mosseri, Netflix CEO Ted Sarandos, marketing agency WPP's CEO Mark Read, Spotify's Chief Public Affairs Officer Dustee Jenkins, and NVIDIA's Vice President Richard Kerris — all of them will be part of the programming roster.The Ministry hopes that the summit will promote India as a "one-stop destination" for content creation, drive the country's creative economy through intellectual property cre-

# UCC on the horizon

As the BJP frames the Uniform Civil Code as a step toward national integration and gender justice, critics warn of growing unrest and constitutional challenges aheadAfter the controversial passage of the Waqf Bill, the Modi Government plans to implement the equally or even more contentious Uniform Civil Code (UCC) passed last year.This raises the question of whether it is the right time to push for the UCC amid ongoing protests against the Waqf Bill, which began after the UCC was approved in Parliament last year.The BJP has released a video recently on the achievements of Modi's first year in his third term and is preparing for the UCC implementation. The video, titled 'Big Moves Under Modi 3.0 — The Journey Has Just Begun...', suggests prioritising the UCC. The video presents it as an important step towards national integration and gender equality.Despite being proposed and withdrawn twice in 2019 and 2020, the UCC bill was eventually approved by Parliament last year. For the BJP, the UCC is a crucial part of its political agenda, alongside the completion of the Ayodhya temple and the abrogation of Article 370 in Jammu and Kashmir. The UCC is a complex issue.It has several angles, such as political, legal, legislative, religious, gender, and Constitutional perspectives. The country witnessed angry agitations even during the passage of the law. Just as the Waqf Act creates unrest, the UCC is bound to trigger nationwide agitations.It is worth noting that while many countries like France, the United Kingdom, the United States, and Australia have a UCC, others like Kenya, Pakistan, Italy, South Africa, Nigeria, and Greece do not.Prime Minister Modi defended the implementation of the UCC in Lok Sabha in December last year, stating that the Constituent Assembly, which drafted the Indian Constitution, wanted the Uniform Civil Code to be enacted by an elected Government.He also highlighted that BR Ambedkar, the chief architect of the Indian Constitution, strongly advocated for a uniform civil code preventing one-sided claims.The Apex Court also emphasised the need for a Uniform Civil Code (UCC) in 1985 to maintain national unity and recommended a single law for all citizens in 1995. In 2019, the Modi Government reaffirmed its commitment to the UCC.The Court had also declared Triple Talaq unconstitutional, promoting gender justice. Minority groups feel that personal laws are vital to cultural and religious identities, and implementing a Uniform Civil Code (UCC) could infringe on religious freedom under Article 25 of the Constitution. India currently has separate personal laws for various religious communities, including Hindus, Muslims, Christians, and Parsis, which govern issues like marriage, divorce, and inheritance. The UCC supporters argue for one law for all citizens.Moreover, experts warn that the UCC could overstep state legislative authority, challenging the principles of



cooperative federalism. The Portuguese Civil Code, introduced in the 19th century, is still in effect in Goa and has not been replaced since the state's liberation.Early this year, Uttarakhand implemented the UCC for the state. Other BJP-ruled states like Assam and Maharashtra want to push it through.The BJP may want to replicate this in different states.The challenges of implementing the UCC are many.While supporters argue for a UCC implementation, others caution against it, citing the need to respect religious and cultural diversity. The lack of consensus among political parties presents a formidable challenge. Many opposition parties and even some NDA allies, and some communities like the Muslims, have strongly opposed it. Ensuring effective implementation across the vast and diverse India is formidable, as it requires preparations for administration, infrastructure, resources, and significant public awareness and education about the UCC. Implementing the UCC brings up concerns about religious freedom and cultural identity.While the Supreme Court upholds the constitutional validity of the Uniform Civil Code, implementing it remains a contentious issue in Indian society and politics. It is a highly sensitive issue in India, with diverse cultures.Many minority communities are concerned about the potential risks to their religious liberties, highlighting the complexity of the issue.The Modi Government claims that the Uniform Civil Code (UCC) will secure equal property rights for women, ensuring fair distribution of a deceased person's assets among the spouse, children, and parents. Previously, only mothers inherited the property.Both parties need to give grounds for divorce. Some communities, like Muslims, are apprehensive that a UCC could undermine this and the protections that the Constitution has provided. Implementing a UCC due to concerns about losing their cultural identity or traditional practices is a key fear. It will be prudent to address the complexities of the implementation before pushing it through, mainly to avoid law and order agitations at the ground level.There are already demonstrations against the Waqf Bill, and the intention to implement the UCC will only add to the unrest. Therefore, a balanced approach, ensuring the rights of all communities, is the only way forward apart from mobilising a political consensus.

# Self-reliance in natural gas: Clearing hurdles in the way

The share of natural gas in India's energy mix has barely moved, reaching only 6.7 per cent. Achieving a boost will require scaling up indigenous output, lowering import dependence, and establishing a supportive policy and regulatory frameworkDelivering the 75th Independence Day (ID) address on 15th August 2021, Prime Minister Narendra Modi vowed to achieve self-reliance in energy production by boosting the gas-based economy. He wished the share of natural gas (NG) in the total energy mix to go up from subsisting at around 6 per cent to 15 per cent by 2030. He reiterated this at India Energy Week (IEW) held on February 11-14, 2025. Presently, the share is a mere 6.7 per cent. The only way to reach the target is to build indigenous production capabilities to the desired scale.

Where do we stand?

According to the Petroleum Planning and Analysis Cell under the Ministry of Petroleum and Natural Gas (MPNG), during the financial year (FY) 2024-25, India's consumption of NG was 72.293 billion metric standard cubic meters (bmscm) — an increase of 7 per cent over the level during FY 2023-24. However, the import of NG (it is imported in a liquefied form commonly known as LNG) during FY 2024-25 was 36.699 bmscm — an increase of 15.4 per cent.Taken as a proportion of consumption, imports were 50.8 per cent during FY 2024-25 up from 47.1 per cent during FY 2023-24. In contrast, the country's production of NG registered declined by 1 per cent to 36.113 bmscm during FY 2024-25.The State-owned major Oil and Natural Gas Corporation or ONGC produced 18.736 bmscm of NG during FY 2024-25, which was 3 per cent less than 19.316 bmscm during FY 2023-24. The share of production in consumption of NG during FY 2024-25 was 49.2 per cent down from 52.9 per cent during FY 2023-24. The upshot is: that even to comply with the 6 per cent share, India had to import more than 50 per cent of its NG requirement.Increasing the share of NG in the total energy mix to 15 per cent would require its consumption to increase from its current annual of 72.293 bmscm to 161.791 bmscm (72.293x15/6.7). The current consumption includes domestic production of 36.113 bmscm. If domestic production stagnates at the current level (in sync with the trend of the last few years) then, to achieve the 15 per cent target, the import of LNG will have to be 125.678 bmscm (161.791-36.113) which works out to about 77 per cent of the consumption.The above calculation assumes no increase in total energy consumption. But, it is increasing at a rapid pace. The country's power demand alone is projected to grow at a compound annual rate of 7 per cent during the next five years (according to the Central Electricity Authority). In that scenario, reliance on imports will be even higher.

How can India increase production?

India has 26 sedimentary basins (SBs) covering an area of 3.4 million sq km that could be searched for hydrocarbon resources. However, only six of the SBs are under commercial exploitation; these too are sub-optimally utilised. Hydrocarbon exploration is a highly capital-intensive and technology-intensive business involving a long gestation period. It is risky, especially when drilling in deep/ultra-deep and high-pressure/high-temperature (D/UD/HP/HT) fields in offshore areas such as the Krishna-Godavari (KG) basin. Multinational companies (MNCs) such as ExxonMobil, Chevron, Total etc. which have the technology and resources can be enthused to take long-term bets in the Indian hydrocarbon sector provided the Government offers them an opportunity to earn an attractive return on their investment on a 'sustained' basis. This, in turn, requires that their efforts in the discovery and development of NG fields don't face regulatory hurdles and that they can sell the gas 'freely' at a 'remunerative' price.On the regulatory front, Modi — Government has removed many hurdles. In recent years, its major decisions are: releasing 0.69 million sq km of hitherto 'No go' area (out of a total of 1.73 million sq km SB area lying offshore) for exploration and production (E&P) activity; granting lease rights over the entire economic life of the allotted fields instead of the extant system of short tenure with extensions; amendments to the Forest (Conservation) Act to enable prompt access to forest areas for exploration of hydrocarbon resources; allowing E&P firms to pick up a block of their choice and give the operator a composite license to search for hydrocarbon in whatever form vis NG, 'shale gas', CBM (coal bed methane) etc under the Hydrocarbon Exploration and Licensing.

Policy decisions ease the process


For long, E&P efforts were hamstrung by cumbersome procedures, multiple approvals and bureaucratic red tape. Approvals were needed at every stage. As many as 37 procedures were required to be followed by a firm awarded block under the New Exploration Licensing Policy or NELP (NELP was launched in 1999 and blocks awarded under it till 2016).Team Modi has substantially liberalised and de-bureaucratised approvals by providing for self-certification of documents and pre-approved clearance of blocks. Under the Oilfields (Regulations and Development) Amendment Bill, 2024 passed by the Parliament on March 12, 2025, the definition of mineral oils has been broadened/expanded to include crude oil, NG, petroleum, condensate, CBM, shale gas and oil, and other varieties (the earlier definition included only petroleum and NG). Besides, the Bill introduces the concept of 'petroleum lease' to separate oil and gas exploration projects from mining projects. This will prevent the former from getting hamstrung by delays due to land and environmental clearances germane to the latter. The latest amendments in the ORD Act,2024 also moot an alternative dispute resolution method within or outside India besides decriminalising violations. The MPNG has also proposed joint development of fields where these are found to be interconnected. This will help avoid disputes like the one seen between ONGC and Reliance Industries Limited (RIL) when the former accused latter of stealing gas from fields given in the KG basin area under NELP. It will also ensure better utilisation of assets and cost savings.

What about freedom of pricing?

Of the domestic gas, on around two-thirds of supplies (mostly from so-called 'legacy fields' given on nomination to ONGC and OIL and from fields given under NELP), the Centre has full control over 'to whom' the supplies will be made and at 'what price'.Although, from April 1, 2023, based on the recommendations of the Kirit Parikh committee, this price expressed on a per million British thermal units (Btu) basis is arrived at by taking 10 per cent of the monthly average of the Indian crude basket in the preceding month and notified every month, the price thus calculated is subject to a ceiling of US$ 6.50 per Btu.Even the pricing of the remaining one-third of domestic NG supplied from the D/UD/HP/HT fields isn't free from control.Technically though, the firms can go for competitive bidding to determine the price for such supplies (referred to as a 'premium' price), this too is subject to a ceiling linked to the prices of alternate fuels including fuel oil, naphtha, and LNG.The legacy fields also suffer from high taxes such as an oil industry development (OID) cess of @20 per cent, higher royalty payments and land taxes in Assam and Rajasthan. Andhra Pradesh Pollution Control Board (APPCB) also levies the so-called 'consent for operation fees'.Besides, NG is not covered under the Goods and Services Tax (GST) which means E&P companies don't get credit for taxes paid on inputs leading to higher cost of gas. The Government should de-regulate the price, allow full freedom of marketing and withdraw taxes and duties.


# A new era for Catholic church

With deep ties to both the United States and Peru, Pope Leo steps into spiritual leadership of 1.4 billion Catholics, inheriting a Church divided by doctrine, challenged by global crises, and yearning for unity, reform, and renewalThe world's attention has been on Rome for the past few days. The Catholics have made history with the election of Robert Francis Prevost, a 69-year-old American cardinal of Spanish descent.He has taken over as the 267th occupant of the throne of St Peter. This momentous event, the first time an American has ascended to the papacy in the 2000-year history of the Catholic Church, is a significant milestone.The Pope is the leader of the Roman Catholic Church. He guides about 1.4 billion Catholics worldwide and is the head of Vatican City. Due to his position, the Pope is regarded as one of the world's most powerful people. He has extensive diplomatic, cultural, and spiritual influence. He is considered the successor of St Peter, the first apostle. He is believed to have the highest teaching authority in faith and morals.Though born in Chicago, Pope Leo XIV spent over two decades working in Peru. He became a dual US and Peruvian citizen in 2015.What do the global Catholics want from a new Pope? Pope Leo will lead a divided Catholic Church of 1.4 billion members, almost the size of India or China. The Church may be losing strength in Europe but is growing rapidly in Latin America, Asia, and Africa. About 40 per cent of all Catholics worldwide are in Latin America, roughly a quarter in Europe, and 16 per cent to 18 per cent in Sub-Saharan Africa.While his predecessor, Pope Francis, accomplished many things during his 12-year papacy, he left an unfinished agenda and many challenges for the new Pope to address. These, such as divorce and remarriage, LGBTQ Catholics, the role of women, and climate change, are significant and will require careful consideration and action.The new Pope will exercise supreme power in faith, morals, church discipline, and Government. He is expected to continue the reforms started by his predecessor, focus on poverty and marginalised people, and build a "bridge" between different groups within the Church.Many watched with interest when Pope Leo appeared on the Vatican balcony. In his first speech, Pontiff spoke to the crowd in Spanish, mentioning "his beloved Diocese of Chiclayo in Peru." This shows that his identity as both an American and a Peruvian will influence his papacy. Many Peruvians remember him as a priest who stood with the country's poorest people. Within the Vatican, he was informally known as the "Latin American Yankee," a nickname that captures his dual identity and capacity to bridge a hemisphere. The crowd cheered when he said, "Peace be with you."What reforms will Pope Leo



XIV focus on during his papacy? How will he address the issue of sexual abuse in the Church? How will he balance traditional beliefs with modern concerns? These will become clear as time goes on.The new Pope has to take several key steps. The new Pontiff has given hints about his priorities as head of the Catholic Church — peace, climate change and technology. But abuse scandals and the role of women will remain important.Like his predecessor, Pope Leo wants to support the poor and marginaliszed. He would like to continue to open the Vatican and listen to voices outside the church hierarchy.Pope Leo XIV's vision is global and inclusive, following Pope Francis's path. He must find ways to balance the Church's rich traditions with important modern issues like climate change and technology. Pope Leo has taken charge of the Catholic Church during a challenging time.The Vatican faces serious financial issues, including a budget deficit of over £73 million and a pension fund deficit exceeding £2 billion. The late Pope Francis started important reforms at the Vatican Bank, known as the IOR, to fix long-standing financial problems, but this work is still unfinished. Pope Leo needs to continue these reforms and address the economic issues to maintain the Church's stability and integrity. A sensitive topic is same-sex couples.In 2023, Pope Francis said Roman Catholic priests can bless same-sex couples. Also, that year, he allowed transgender people to be baptised and to act as godparents. People around the world will closely watch how he addresses these issues.Pope Leo has recognised that artificial intelligence significantly challenges human dignity, justice, and labour.He has stated that the Church will address these issues. Vatican observers see this commitment as a positive sign of his leadership. It gives people confidence in his ability to guide the Church through modern problems.Additional challenges include balancing tradition with modernity, maintaining unity while implementing reforms, and navigating an increasingly volatile global environment. These are the hurdles that Pope Leo must overcome.Pope Leo XIV's leadership can change the Church, bringing hope for the future. His background, challenges, and goals suggest that he could lead to significant changes and progress for the Catholic Church.







## భారత కోచింగ్ స్టాఫ్‌కు నిద్ర కరువైంది!.. కారణం ఆ ఇంగ్లీష్ బ్యాటరే!




లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ స్టేడియం వేదికగా ఇండియా, ఇంగ్లండ్ జట్ల మధ్య చివరి టెస్ట్ మ్యాచ్ ఉత్కంఠగా సాగుతోంది. మూడో రోజు చివరికి భారత్ పటిష్ట స్థితిలో ఉన్నప్పటికీ, నాలుగో రోజు ఆట ముగిసేసరికి పరిస్థితి ఇంగ్లండ్‌కు అనుకూలంగా మారింది. ఇంగ్లీష్ బ్యాటర్ల అద్భుత ప్రదర్శనతో టీమిండియా తీవ్ర ఒత్తిడిలోకి వెళ్లింది. ఈ సిరీస్ మొత్తంలో ఒక ఇంగ్లీష్ బ్యాటర్ తమ కోచింగ్ స్టాఫ్‌కు నిద్రపట్టకుండా చేశాడని భారత బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ స్వయంగా ఒప్పుకున్నారు.నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ ఒక దశలో 106 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. అయితే ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన హ్యారీ బ్రూక్(111), జో రూట్(105) అద్భుతంగా బ్యాటింగ్ చేశారు. వీరిద్దరూ కలిసి 4వ వికెట్‌కు ఏకంగా 195 పరుగుల భారీ భాగస్వామ్యం నెలకొల్పి ఇంగ్లండ్‌ను విజయానికి చేరువ చేశారు. జో రూట్ ఈ సిరీస్‌లో భారత బౌలర్లకు పలుమార్లు తలనొప్పిగా మారాడు. కీలక సమయాల్లో సెంచరీలు, అర్థ సెంచరీలు సాధించి భారత వ్యూహాలను దెబ్బతీశాడు. ఈ ప్రదర్శనతో భారత జట్టు మేనేజ్మెంట్ తీవ్ర ఆందోళన చెందింది. మోర్నే మోర్కెల్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. "జో రూట్ మా నిద్రను దూరం చేశాడు. అతన్ని చివరికి ఔట్ చేసినప్పుడు నేను చాలా సంతోషించాను" అని చెప్పుకొచ్చారు. ఇది రూట్ వికెట్ పట్ల భారత శిబిరంలో ఎంత ఉపశమనం ఉందో తెలియజేస్తుంది.ఈ టెస్ట్ సిరీస్‌లో భారత ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతమైన బౌలింగ్‌తో అందరినీ ఎంతగానో ఆకట్టుకున్నాడు. తన స్వింగ్, పేస్, సరైన లెంగ్త్‌తో అతను బ్యాటర్లను ఇబ్బంది పెట్టాడు. దీనికిగానూ సిరాజ్ అన్ని వర్గాల నుంచి ప్రశంసలు అందుకుంటున్నాడు. భారత ఆటగాళ్లతో పాటు ఇంగ్లీష్ దిగ్గజం జో రూట్ కూడా సిరాజ్ బౌలింగ్‌ను మెచ్చుకున్నాడు. బౌలింగ్ కోచ్ మోర్నే మోర్కెల్ ఈ విషయం గురించి మాట్లాడుతూ, "మహ్మద్ సిరాజ్‌కు గుర్తింపు లభించినందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. మ్యాచ్‌కు ముందు అతనితో మాట్లాడినప్పుడు, తనకు ఆడే అవకాశం వస్తే ఖచ్చితంగా ఆడతానని నమ్మకంగా చెప్పాడు" అని వెల్లడించారు. మహ్మద్ సిరాజ్ ఆత్మవిశ్వాసాన్ని, అతని అంకితభావాన్ని ఈ వ్యాఖ్యలు స్పష్టం చేస్తాయి.

## గిల్ ఒక్క మాట.. ఓవల్ టెస్ట్ గమనాన్నే మార్చేసిన మంత్రం!

ఇంగ్లండ్ జట్టుతో జరుగుతున్న చివరి టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు ఓటమి అంచున్న ఉన్నప్పుడు యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ పలికిన కొన్ని మాటలు ఆట గమనాన్నే మార్చేశాయి. శుభ్‌మన్ గిల్ ఈ స్ఫూర్తిదాయకమైన మాటలు భారత జట్టుకు కొత్త నమ్మకాన్ని ఇచ్చి మ్యాచ్‌లో అద్భుతంగా పుంజుకోవడానికి సహాయపడ్డాయి. ఇది కేవలం ఒక మాట కాదు, ఒత్తిడిలో ఉన్న జట్టుకు ఆత్మస్థైర్యాన్ని నింపి గెలుపు ఆశలను చిగురింపజేసిన ఒక మంత్రం అని చెప్పొచ్చు.ఓవల్ మైదానంలో జరుగుతున్న ఐదో టెస్ట్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ జట్టు 374 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగింది. చరిత్రలో ఈ మైదానంలో ఇంత పెద్ద లక్ష్యాన్ని ఏ జట్టు కూడా ఛేదించి గెలవలేకపోవడం గమనార్హం. నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్ జట్టు ఒక దశలో కేవలం 106 పరుగులకు 3 కీలక వికెట్లు కోల్పోయి తడబడింది.దీంతో భారత్ శిబిరంలో ఆశలు చిగురించాయి. అయితే, ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన హ్యారీ బ్రూక్ (111), జో రూట్ (105) అద్భుతంగా బ్యాటింగ్ చేసి భారత బౌలింగ్‌ను చెదరగొట్టారు. ఈ ఇద్దరూ కలిసి 4వ వికెట్‌కు ఏకంగా 195 పరుగులు జోడించి, ఇంగ్లండ్ విజయాన్ని దాదాపు ఖాయం చేశారనిపించింది. ముఖ్యంగా జో రూట్ తన కెరీర్‌లో 39వ టెస్ట్ సెంచరీని పూర్తి చేసినప్పుడు, ఇంగ్లండ్ విజయానికి కేవలం 44 పరుగులు మాత్రమే అవసరం కాగా, వారి చేతిలో ఇంకా 6 వికెట్లు మిగిలి ఉన్నాయి. ఈ స్థితిలో భారత ఆటగాళ్లు తీవ్రంగా నిరుత్సాహపడి, మ్యాచ్ తమ చేతుల్లోంచి పూర్తిగా చేజారిపోయిందని భావించారు. వారి శరీర భాషలోనే ఆ ఓటమి భయం స్పష్టంగా కనిపించింది.అలాంటి కీలక స్లిప్‌లో ఫీల్డింగ్ చేస్తున్న యువ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ తన సహచర ఆటగాళ్లను చూసి హిందీలో ఉత్సాహంగా మాట్లాడాడు. అతని మాటలు స్టంప్ మైక్‌లో స్పష్టంగా రికార్డయినప్పుడు స్టేడియం అంతా వినిపించాయి. "రండి, కుర్రాళ్ళూ.. ఇంకో గంట మాత్రమే కష్టపడదాం, ఆ తర్వాత అందరం కలిసి విశ్రాంతి తీసుకుందాం" అని అతను అన్నాడు. ఈ ఒక్క మాట జట్టుకు కొత్త ప్రాణం పోసింది.శుభ్‌మన్ గిల్ అలా అన్న తర్వాతి కొన్ని నిమిషాల్లోనే ఆటలో అద్భుతం జరిగింది. అంతకుముందు వికెట్లు తీయడానికి కష్టపడ్డ భారత బౌలర్లు ఒక్కసారిగా విజృంభించారు. ప్రసిద్ కృష్ణ వేసిన బంతికి కొత్తగా క్రీజులోకి వచ్చిన జాకబ్ బెథెల్ ఔట్ అయ్యాడు. ఇది ఇంగ్లండ్ శిబిరంలో కాస్త ఆందోళన రేకెత్తించింది. ఆ తర్వాతి ఓవర్‌లోనే భారత బౌలర్లకు పెద్ద తలనొప్పిగా మారిన, సెంచరీతో రాణించిన జో రూట్‌ను కూడా ప్రసిద్ కృష్ణే ఔట్ చేసి ఇంగ్లండ్ జట్టును తీవ్ర షాక్‌కు గురిచేశాడు. వెంటవెంటనే వికెట్లు పడటంతో ఇంగ్లండ్ జట్టు 337 పరుగులకు 6 వికెట్లు కోల్పోయి అనూహ్యంగా తడబడింది. విజయం ఖాయమైందని స్టేడియంలో సంబరాలు చేసుకుంటున్న ఇంగ్లండ్ అభిమానులకు ఇది పెద్ద షాక్‌గా మారింది. ఈ కీలక వికెట్లతో భారత జట్టుకు ఒక్కసారిగా కొత్త ఉత్సాహం, గెలుపుపై కొత్త ఆశలు చిగురించాయి.

# 'స్పిరిట్' హీరోయిన్‌కి ఊరట దక్కినట్లేనా...!



ఇండస్ట్రీలో అడుగు పెట్టిన దాదాపు ఐదేళ్ల తర్వాత 'యానిమల్' సినిమాతో త్రిప్తి డిమ్రికి బ్రేక్ దక్కింది. రణబీర్ కపూర్ హీరోగా సందీప్ రెడ్డి వంగ దర్శకత్వంలో వచ్చిన యానిమల్ సినిమాలో త్రిప్తి చిన్న పాత్రలోనే నటించింది. అయినా కూడా హీరోయిన్‌గా నటించిన రష్మిక మందన్న పాత్ర కంటే త్రిప్తి పాత్రకు వెయిట్ ఎక్కువ లభించింది. అంతే కాకుండా ఆ సినిమాతో త్రిప్తి బాలీవుడ్‌లో ఒక్కసారిగా స్టార్ అయింది. యానిమల్ విడుదలకు ముందు త్రిప్తి ఇండస్ట్రీలో సగానికి పైగా తెలియదు. కానీ ఎప్పుడైతే యానిమల్ హిట్ పడిందో అప్పటి నుంచి త్రిప్తి గురించి చర్చ మొదలైంది. 2023 చివర్లో యానిమల్ సినిమాతో వచ్చిన త్రిప్తికి ఆ ఒక్క సినిమా కారణంగా గత ఏడాది అంటే 2024లో ఏకంగా మూడు సినిమాలు చేసే అవకాశం దక్కింది. త్రిప్తి వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేసింది.గత ఏడాదిలో త్రిప్తి నటించిన బాడ్ న్యూజ్, విక్కీ విద్యా కా వో వాలా వీడియో, భూల్ భులయ్యా 3 సినిమాలు విడుదల అయ్యాయి. మూడు సినిమాలు కమర్షియల్‌గా అనుకున్న స్థాయిలో ఆడలేదు. దాంతో త్రిప్తి పై మెల్ల మెల్లగా నెగిటివిటీ ప్రారంభం అయింది. ఈ ఏడాది అది కాస్త ఎక్కువ అయింది. త్రిప్తిని కావాలని కొందరు బాలీవుడ్‌కు చెందిన సీనియర్ హీరోయిన్స్ పీఆర్ టీమ్స్ టార్గెట్ చేశాయి, నెగిటివ్‌గా ప్రచారం చేస్తున్నారు అనే చర్చ మొదలైంది. ఆ సమయంలో ప్రభాస్ స్పిరిట్ సినిమా నుంచి దీపికా పదుకునేను తొలగించి త్రిప్తిని ఎంపిక చేయడంతో ఒక్కసారిగా ఆమె గురించిన చర్చ జరగడం మొదలైంది. త్రిప్తిని డీగ్రేడ్ చేస్తూ విమర్శలు చేసిన వారు చాలా మంది ఉన్నారు. వరుసగా ఫ్లాప్స్ పడుతున్న సమయంలో, తీవ్రమైన విమర్శలు ఎదుర్కొంటున్న సమయంలో త్రిప్తికి 'ధడక్ 2' కాస్త ఊరట కలిగించిందని చెప్పాలి.జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటించిన మొదటి చిత్రం ధడక్. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని సొంతం చేసుకోక పోయినా జాన్వీ మొదటి సినిమా కావడం వల్ల అందరికీ గుర్తుండి పోయింది. అందుకే ఆ ఫ్రాంచైజీలో లవ్ స్టోరీతో సిద్ధాంత్ చతుర్వేది హీరోగా త్రిప్తి డిమ్రి హీరోయిన్‌గా నటించిన 'ధడర్ 2' వచ్చింది. సినిమాకు మొదటి నుంచి కూడా కాస్త నెగటివ్ ప్రచారం ఉంది. దాంతో ఓపెనింగ్ ఆశించిన స్థాయిలో అందుకోలేదు. కానీ సినిమా విడుదల తర్వాత మెల్ల మెల్లగా మౌత్ టాక్‌తో పాజిటివ్ కలెక్షన్స్ వైపు అడుగులు పడుతున్నాయి. రెండో వారంకు ఖచ్చితంగా సినిమా పుంజుకుంటుందనే నమ్మకంను మేకర్స్‌తో పాటు, బాక్సాఫీస్ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.ధడక్ 2 సినిమాలో త్రిప్తి డిమ్రి నటనకు విమర్శకుల ప్రశంసలు దక్కాయి. సింపుల్ అమ్మాయి లుక్‌లో త్రిప్తి మెప్పించింది. యానిమల్ తర్వాత ఆ స్థాయిలో పాజిటివ్ టాక్ ఈ సినిమాకు, అందులోని పాత్రకు దక్కడం విశేషం. గత ఏడాది మొత్తం విమర్శలు ఎదుర్కొన్న త్రిప్తి, మొన్నటి వరకు సోషల్ మీడియాలో టార్గెట్ అయిన త్రిప్తికి ధడక్ 2 సినిమా చాలా పెద్ద రిలీఫ్ ను ఇచ్చినట్లు అయిందని ఇండస్ట్రీ వర్గాల వారు, ముఖ్యంగా సోషల్ మీడియాలో ఆమెను అభిమానించే వారు కామెంట్స్ చేస్తున్నారు. త్రిప్తి డిమ్రి ఇదే జోష్‌తో మరిన్ని సినిమాల్లో నటించాలని, త్వరలో నటించబోతున్న ప్రభాస్ స్పిరిట్ సినిమా సైతం మంచి విజయాన్ని సొంతం చేసుకోవాలని అభిమానులు కోరుకుంటున్నారు.సందీప్ వంగ చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుని మరీ త్రిప్తి డిమ్రిని స్పిరిట్ సినిమాకు తీసుకున్నాడు. దాంతో ఆయన ఖచ్చితంగా స్పిరిట్ తో త్రిప్తికి భారీ విజయాన్ని కట్టబెట్టడం ఖాయం అంటున్నారు. ఈ ఏడాది చివరి నుంచి స్పిరిట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కాబోతుంది. స్పిరిట్ సినిమా కమిట్ అయిన కారణంగా త్రిప్తి కొత్తగా సినిమాలు కమిట్ కావడానికి కాస్త ఎక్కువ సమయం పట్టే అవకాశాలు ఉన్నాయి. స్పిరిట్ సినిమా తర్వాత త్రిప్తి తన రెమ్యూనరేషన్ ను రెండు మూడు రెట్లు పెంచే అవకాశాలు ఉన్నాయనే టాక్ సైతం వినిపిస్తుంది.

## కింగ్ డమ్ పరిస్థితి ఏంటి..?



విజయ్ దేవరకొండ కింగ్ డమ్ ఫ్యాన్స్ ఆహా ఓహో అంటున్నా కామన్ ఆడియన్స్ మాత్రం సినిమాకు మిశ్రమ స్పందన ఇస్తున్నాడు. విజయ్ దేవరకొండ పరంగా సినిమాలో ఎలాంటి కంప్లైంట్స్ లేవు. సూరీ పాత్రలో విజయ్ కసితో నటించాడు. అర్జున్ రెడ్డి సినిమాలో తన పెర్ఫార్మెన్స్ తో సూపర్ అనిపించిన విజయ్ దేవరకొండ కింగ్ డమ్ కోసం మరోసారి తన యాక్షన్ తో మెప్పించాడు. ఐతే సినిమా కథ, కథనాలు సరిగా కుదరకపోవడంతో ఈ టాక్ తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.ఐతే కింగ్ డమ్ కలెక్షన్స్ లెక్కలుగా మేకర్స్ నుంచి ఫస్ట్ డే, సెకండ్ డే, థర్డ్ డే పోస్టర్స్ వస్తున్నాయి. కలెక్షన్స్ రేంజ్ చూస్తే ఇదేదో బ్లాక్ బస్టర్ అనేలా ఉంది. కానీ ఆ సినిమా నిర్మాత నాగ వంశీనే ఆ కలెక్షన్స్ పోస్టర్స్ అన్నీ కూడా మానిపులేషనే అని అన్నాడు. ఫ్యాన్స్ శాటిస్ఫ్యాక్షన్ కోసం మాత్రమే పోస్టర్స్ అంటూ ఆయనే రీసెంట్ ఇంటర్వ్యూలో చెప్పాడు. మరి ఇప్పుడు విజయ్ దేవరకొండ కింగ్ డమ్ కు వేస్తున్న కలెక్షన్స్ పోస్టర్స్ కూడా అలాంటివేనా లేదా నిజంగానే అంత వస్తున్నాయా అన్నది తెలియాల్సి ఉంది.కింగ్ డమ్ సినిమా హిట్టా, ఫ్లాప్ అన్నది నిర్ధారణ కావాలంటే ఒరిజినల్ కలెక్షన్స్ బయటకు రావాల్సి ఉంటుంది. ఎందుకంటే బ్రేక్ ఈవెన్ అయ్యిందా లేదా.. వసూళ్లు ఎంత తెస్తుంది ఏంటి అన్నది అఫీషియల్ గా ఎవరికీ తెలియదు. వాళ్లు పోస్టర్స్ వేస్తే అదే నిజం అనుకునే పరిస్థితి ఉంది. జూలై 31 గురువారం రిలీజైన కింగ్ డమ్ సినిమా అసలైన పరీక్ష మండే అంటే ఈరోజు నుంచి ఉంటుంది.వీకెండ్ వరకు ఎలా ఉన్నా సోమవారం రోజు నిలబడితేనే సినిమా సక్సెస్ అయినట్టు. అంతేకాదు సినిమా హిట్టా, ఫ్లాపా అని తేల్చేది కూడా వీక్ డేస్ లోనే.. బ్రేక్ ఈవెన్ దగ్గర దాకా వచ్చి కలెక్షన్స్ ఆగినా కూడా అది ఫ్లాప్ అన్నట్టే లెక్క. మరి విజయ్ దేవరకొండ కింగ్ డమ్ కలెక్షన్స్ లెక్క ఏంటో తెలియాలి.ఐతే విజయ్ దేవరకొండ రీసెంట్ మూవీస్ తో పోలిస్తే మాత్రం కింగ్ డం కాస్త బెటరే అని చెప్పొచ్చు. కానీ ఒక సినిమా సూపర్ హిట్ అయ్యేది కేవలం తొలిరోజు వచ్చే టాకే కాదు అది కలెక్ట్ చేసిన కలెక్షన్స్ బట్టి కూడా ఉంటుంది.విజయ్ దేవరకొండ సరసన భాగ్య శ్రీ బోర్స్ హీరోయిన్ గా నటించిన కింగ్ డమ్ సినిమాకు అనిరుద్ మ్యూజిక్ ఇచ్చాడు. సినిమాలో విజయ్ కి ఏమాత్రం తీసిపోని విధంగా తన అన్న పాత్రలో మరో యువ హీరో సత్యదేవ్ ఆకట్టుకున్నాడు.

## ఎదగనీయకుండా ఎన్నో కుట్రలు చేశారు

కోలీవుడ్ నటుడు అజిత్ సినీ పరిశ్రమలోకి వచ్చి 33 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా తన ఫ్యాన్స్ ను ఉద్దేశిస్తూ ఓ ఎమోషనల్ నోట్ ను షేర్ చేసుకున్నారు. ఆ నోట్ లో అజిత్ పలు విషయాల గురించి మాట్లాడారు. తాను ఇవాళ ఈ స్థాయిలో ఉండటానికి కారణం తన అభిమానులు మరియు భార్య షాలినినే అని ఎంతో గర్వంగా తెలిపారు. ఇంతకీ అసలు అజిత్ ఆ నోట్ లో ఏం రాశారో తెలుసుకుందాం.ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకపోయినా చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోగా ఎదిగి ఆదర్శంగా నిలవొచ్చని అజిత్ ప్రూవ్ చేశారు. కెరీర్ స్టార్టింగ్ లోనే లవర్ బాయ్ ఇమేజ్ తెచ్చుకున్న అజిత్, ఆ తర్వాత మాస్ హీరోగా మారి తమిళ ఇండస్ట్రీని శాసించే స్థాయికి చేరుకోవడంతో పాటూ కొన్ని కోట్ల మంది అభిమానులను సంపాదించుకున్నారు. ఓ వైపు సినిమాలు చేస్తూనే మరోవైపు రేసింగుల్లో పాల్గొంటూ సక్సెస్‌ఫుల్ గా ముందుకు దూసుకెళ్తున్నారు అజిత్.ఈ సందర్భంగా తన సుదీర్ఘ ప్రయాణంలో తనకు తోడుగా ఉన్న ఫ్యాన్స్ కు లైఫ్ లాంగ్ రుణపడి ఉంటానని చెప్పిన అజిత్, తాను ఈ స్థాయికి అంత సులభంగా రాలేదని, తన ప్రయాణంలో ఎన్నో ఇబ్బందులు పడటంతో పాటూ ఎత్తు పల్లాలను చూశానని ఎమోషనల్ అయ్యారు. అన్ని సమయాల్లో ఫ్యాన్స్ అండగానే ఉన్నారని, సినిమాలు హిట్టైనా, ఫ్లాపైనా ఫ్యాన్స్ మాత్రం తనతోనే ఉన్నారని అజిత్ గుర్తు చేసుకున్నారు.33 ఏళ్ల కెరీర్లో ఎన్నో మైలురాళ్లను దాటానని, మరిన్ని మైలురాళ్లను దాటడానికి రెడీగా ఉన్నానని చెప్పారు అజిత్. ఈ జర్నీలో ఎన్ని ఎదురుదెబ్బలు, వైఫల్యాల ఎదురైనా వాటన్నింటినీ తట్టుకుని రెగ్యులర్ గా పోరాడుతూనే వచ్చానని, పరీక్ష ఏదైనా అందులో గెలిచి పడిలేచిన కెరటంలా తయారయ్యానని, ఎన్ని జరిగినా తన పట్టుదలను మాత్రం ఎప్పుడూ వదులుకోలేదని, సినిమాల్లో రాణిస్తూనే మోటార్ రేసింగ్ లో కూడా భాగమయ్యానని, అక్కడ కూడా తనకెన్నో ఎదురుదెబ్బలు తగిలాయని అజిత్ తెలిపారు.రేసింగ్ లో తనను ఎదగనీయకుండా చేయాలని ఎందరో కుట్రలు చేశారని, చాలా అవమానాలు ఎదుర్కొన్నానని, కానీ అవన్నీ తిప్పి కొట్టి గెలిచానని,ఫెయిల్ అయిన ప్రతీసారీ ఫ్యాన్స్ చూపించే ప్రేమే తనను మరింత ముందుకు నడిపించిందని, వీటన్నింటికీ ఎలా కృతజ్ఞతలు చెప్పాలో కూడా తనకు తెలియడం లేదని, ఫ్యాన్స్ తో పాటూ తాను ఈ పొజిషన్ లో ఉండటానికి భార్య షాలినీ కూడా ముఖ్య కారణమని చెప్పారు అజిత్. ఫ్యాన్స్ తో ఎప్పుడూ నిజాయితీగా ఉండటానికే ప్రయత్నిస్తానని చెప్పిన అజిత్, రేసింగ్ లో దేశానికి మరిన్ని మెడల్స్ తీసుకొచ్చి దేశాన్ని గర్వపడేలా చేస్తానని తన పోస్ట్ లో రాసుకొచ్చారు.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM